## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:322 | బుధవారం జూన్ 24, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

## కేంద్రమంత్రులతో సిఎం రేవంత్ చర్చలు ఫలప్రదం

### ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ
### మెట్రో రైలుపై చర్చల్లో కీలక పురోగతి





హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది. ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేంద్రప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల ప్రక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో..

పేజి 2లో ▶



## కోర్టులో భర్తకోసం భార్య వెతికే కథే తెలుసు: విజయ్‌పై ఉదయనిధి వ్యక్తిగతదాడి

తమిళనాడులో రాజకీయాలు కొత్త మలుపు తీసుకున్నాయి. మంగళవారం అసెంబ్లీ సమావేశాల్లో విజయ్ చేసిన ప్రసంగానికి ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ కౌంటర్ ఇస్తూ వ్యక్తిగత విమర్శలు చేశారు. విజయ్-సంగీత విడాకుల అంశాన్ని ప్రస్తావించారు.అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట ఘటన, రైతుల నిరసన అంశాలను విజయ్ ప్రస్తావించారు. ప్రతిపక్ష పార్టీలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ.. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను అర్థం చేసుకొని, మద్దతు ఇవ్వాలని రైతులను సీఎం కోరారు. ఈ వ్యాఖ్యలపై అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా ఉన్న ఉదయనిధిస్టాలిన్ స్పందించారు. "ప్రతిపక్షాలు రెచ్చగొట్టడం వల్లే రైతులు నిరసన తెలుపుతున్నారని విజయ్ (ఎఱుయిఝుఎ) పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. చిన్న స్టోరీ చెప్తానంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రైతుల గౌరవానికి భంగం కలిగించేవిగా ఉన్నాయి.

పేజి 2లో ▶

## గేట్లు సిద్ధం.. తుంగ'భద్రం'

- కొత్తగేట్ల ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం
- రూ.51 కోట్లతో 33 కొత్తగేట్ల అమరిక
- 25న ప్రారంభించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏపీ, కర్నాటక ప్రతిష్ఠాత్మక చర్యలు
- ఆంధ్రప్రదేశ్‌లో 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు




**అమరావతి, జూన్ 23 :**
ఆంధ్రప్రదేశ్, కర్నాటక రాష్ట్రాలకు వరప్రదాయిని అయిన తుంగభద్ర ప్రాజెక్టు కొత్తగేట్ల అమరికతో సరికొత్త రూపును సంతరించుకుంది. రూ.51 కోట్ల వ్యయంతో మొత్తం 33 గేట్ల ఏర్పాటు పనులు పూర్తికాగా, వీటిని ఈ నెల 25వ తేదీన కర్నాటక ముఖ్యమంత్రి శివకుమార్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించనున్నారు.

పేజి 2లో ▶

## బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం దన్ను



- కొత్తగా 10 బీసీ గురుకులాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- ఒక్కో గురుకులంలో 37 ఉద్యోగాల భర్తీకి నిర్ణయం
- ఇటీవలే 6 గురుకులాలు జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్
- బడి బయట బీసీ బిడ్డలు ఉండకూడదనేదే ప్రభుత్వ లక్ష్యం
- నూతన గురుకులాల ఏర్పాటుపై మంత్రి సవిత హర్షం

2లో

## ప్రకృతి వ్యవసాయంతో పశుగ్రాస భద్రత



- పచ్చిమేత కొరత నివారణకు పశు సంవర్ధక శాఖ ముందస్తు చర్యలు
- వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు ప్రత్యేక ప్రణాళిక
- అవగాహన కరపత్రాలను విడుదల చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పశు గ్రాసాల సాగుకు ప్రోత్సాహం
- గ్రామ స్థాయిలో పశుపోషకులకు విస్తృత అవగాహన

**అమరావతి, జూన్ 23 :**
రాష్ట్రంలో రానున్న వ్యవసాయ సీజన్‌లో తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాల నేపథ్యంలో పశు సంపద రక్షణ, పశుపోషకుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ముందస్తు కార్యాచరణ చేపట్టింది. వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పశువులకు పచ్చిమేత కొరత తలెత్తకుండా చూడాలనే లక్ష్యంతో పశుసంవర్ధక శాఖ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పశుగ్రాసాల సాగును ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా ప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానంపై రూపొందించిన అవగాహన కరపత్రాలను రాష్ట్ర వ్యవసాయ,

పేజి 2లో ▶

## రాయలసీమలో 'పసిడి' పంట



- స్వర్ణగిరిగా మారనున్న జొన్నగిరి
- రూ.405 కోట్లతో ప్రైవేట్ రంగంలో గోల్డ్ మైనింగ్
- గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
- రాష్ట్ర ఖజానాకు 4 శాతం రాయల్టీ ఆదాయం
- 700 మందికి లభించనున్న ఉపాధి అవకాశాలు

2లో

# కాంగ్రెస్ హామీలపై హరీష్ రావు ఫైర్

## రైతుబంధు, రుణమాఫీపై విమర్శలు

**'రైతు క్షమాపణ సభ'గా మార్చాలంటూ ఎద్దేవా**
**కేసీఆర్ పాలనను గుర్తుచేసిన హరీష్**
**'రైతు ఆశీర్వాద సభ' కాదు.. 'రైతు క్షమాపణ సభ' పెట్టుకోండి.!**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలకు, రైతులకు నమ్మకద్రోహం చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు మండిపడ్డారు. హామీలు 100 రోజుల్లో నెరవేర్చకపోతే నిలదీయమన్న భట్టి విక్రమార్క మాటలను గుర్తు చేస్తూ.. మరి ఇప్పుడు రండి, మిమ్మల్ని నిలదీస్తాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలపై హరీష్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేమిచ్చిన పంటల బోనస్ 3 సార్ల రైతు బంధు కంటే ఎక్కువ అని మంత్రి జూపల్లి కృష్ణారావు అంటుండు. అసలు జూపల్లికి తెలివి ఉందా..? అని మాజీ మంత్రి మండిపడ్డారు. అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. రెండు బోనస్‌లు అయితే ఎగ్గొట్టినవ్.. పోయిన యాసంగి బోనస్ రూ.1200 కోట్లు, ఈ యాసంగి బోనస్ రూ. 1000 కోట్లు ఎగ్గొట్టినవ్ అని సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు. అంతగొడితే నువ్వు బోనస్ ఇచ్చింది రూ.2500 కోట్లు.. కానీ మీరు ఎగగొట్టిన రైతు బంధు విలువ రూ.29,350 కోట్లు అని ధ్వజమెత్తారు. జూపల్లి తెలుసుకో లెక్క. చర్చ పెడదామా.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడదాం. నువ్వు ఇచ్చిన బోనస కేవలం 3వేల కోట్లు కూడా దాటదు. నువ్వేమైనా తెలిసి మాట్లాడుతున్నవా.. తెలియక మాట్లాడు తున్నవా..? చిన్న మెదడు ఏమైనా చితికిపోయిందా..? నాకైతే అర్థమైతలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ.

2లో

## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

**గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై తుమ్మల విజ్ఞప్తి**



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు.

2లో

## రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ పురస్కారాల ప్రదానం





- ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత అవార్డుల పంపిణీ
- పద్మ అవార్డులు అందుకున్న వివిధ రంగాల ప్రముఖులు
- ఏపీ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లకు పద్మశ్రీ
- కళారంగంలో చేసిన విశేష కృషికి దక్కిన అత్యున్నత గౌరవం
- అవార్డు గ్రహీతలను అభినందించిన అధికారులు, ప్రముఖులు

2లో

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి మరియు చట్టాలని ఇంప్లిమెంట్ చేయాలి





**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 23 జూన్**

ప్రతి మంగళవారం

టి జి ఎస్ ఆర్టీసీ డిపోలో గల నవభారత నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ కార్మికుల తలరాతను మార్చిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం రోజున జ్ఞాన పూలమాల యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది బహుజన కార్మికులు ఏకమై కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరుగుతుంది259వారం పూలమాలము ఇప్పిచ్చినవారు కృష్ణ డ్రైవర్ డి రామచంద్ర జంకె రెడ్డి శంకరయ్య కే నర్సింగ్ రావు ఎన్ శ్రీనివాస్ కే రమేష్ జీవన్ శ్రామిక్ కే రవీందర్ మేకల రాజేందర్ సుద్దాల సురేష్ ఎం గోపి మరియు వెయ్యడం జరిగినది వారం వారం ప్రతి ఒక్కరికి అవకాశం ఇవ్వడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జ్ఞాన పూలమాల వేయవచ్చును జై భీమ్ జై జై భీమ్ మా తలరాతలు మార్చిన మహనీయునికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించిన కార్మికులు

# కాంగ్రెస్ హామీలపై హరీష్ రావు ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఆయన దగ్గర మూడు శాఖలున్నాయి. విద్యాశాఖ, హోంశాఖ, మున్సిపల్ శాఖ.. ఈ మూడింటిలో కూడా అట్టర్‌ఫ్లాప్ అయిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులుండి చేసింది గుండుసున్నా. రేవంత్ రెడ్డి మూడు శాఖలు పెట్టుకుని చేసింది కూడా గుండు సున్నా. విద్యాశాఖ మంత్రిగా ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణలో రేవంత్ రెడ్డి ఫెయిల్ అయిపోయిండు.. మున్సిపల్ శాఖ, హోంమంత్రిగా ఫెయిల్ అయిండు. కానీ ఒక్క దాంట్లో మాత్రం పాసయ్యిండు. ఢిల్లీకి సంచులు మోసే శాఖలో మాత్రం పాసయ్యిండంటూ ఎద్దేవా చేశారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలు, ఇచ్చిన హామీలు , వాటిపై ఆయన ఎన్నిసార్లు మాట తప్పారో చూపే ప్రత్యేక వీడియోలను స్క్రీన్‌పై ప్లే చేస్తూ హరీష్ రావు కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రెండు పంటలకు రూ. 10 వేలు చొప్పున రైతుబంధు ఇస్తుంటే, తాము అధికారంలోకి వస్తే మూడు పంటలకు రూ. 15 వేలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు నమ్మబలికారని హరీష్ రావు విమర్శించారు. తీరా అధికారంలోకి వచ్చాక ఆ హామీని ఎందుకు అమలు చేయలేదని ఆయన నిలదీశారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. కరోనా మహమ్మారి వంటి అత్యంత కఠినమైన ఆర్థిక పరిస్థితుల్లో కూడా ఎక్కడా ఆగకుండా 13 లక్షల రైతు కుటుంబాలకు రూ. 73 వేల కోట్ల రైతుబంధు నిధులను సకాలంలో అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని గుర్తు చేశారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకపోయినా ప్రజలకు ఏం కావాలో ముందే గుర్తించి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఇప్పుడు అచ్చంపేట చూసినా, అశ్వారావుపేట చూసినా ప్రజలందరి నోటా 'మళ్లీ కేసీఆర్ రావాలి' అనే మాట ఒక్కటే వినిపిస్తోందని అన్నారు. రెండు లక్షల రైతు రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఎగ్గొట్టిందని హరీష్ రావు ధ్వజమెత్తారు. భద్రాద్రి రాముడిని సాక్షిగా పెట్టి రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి, చివరకు ఆ దేవుడినే మోసం చేశారని, ఇక ప్రజలను మోసం చేయకుండా ఉంటారా అని ప్రశ్నించారు. త్వరలోనే మధిరలో

# ప్రకృతి వ్యవసాయంతో పశుగ్రాస భద్రత

మొదటిపేజీ తరువాయి

పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

**మెరుగైన పశుగ్రాస దిగుబడులు**

వాతావరణ మార్పుల ప్రభావం వ్యవసాయంతో పాటు పశుసంపదపై కూడా పడుతున్న నేపథ్యంలో రైతులు, పశుపోషకులు పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ ప్రకృతి వ్యవసాయ సాంకేతికతలను అనుసరించడం ద్వారా మెరుగైన పశుగ్రాస దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. పచ్చిమేత లభ్యత, పశుగ్రాస నిల్వ, తాగునీటి వసతులు, పశుసంరక్షణ చర్యలపై సమగ్ర సమాచారం అందించేందుకు ఈ కరపత్రాలు ఉపయోగపడతాయని వివరించారు.

**విస్తృత స్థాయిలో అవగాహన**

గ్రామ స్థాయిలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ద్వారా రైతులు, పశుపోషకులకు ఈ కరపత్రాలను పంపిణీ చేసి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. పశుసంపద పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎలాంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఎదురైనా పశు పోషకులకు అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ముందస్తు ప్రణాళికతో వ్యవహరించడం ద్వారా పశుసంపదను సులభంగా సంరక్షించుకోవచ్చని పశు సంవర్ధక శాఖ అధికారులు పేర్కొన్నారు.

**కార్యక్రమంలో ప్రముఖుల భాగస్వామ్యం**

రాష్ట్రవ్యాప్తంగా రైతులు, పశుపోషకులకు అవగాహన కల్పించేందుకు ఈ కరపత్రాలను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా. టి. దామోదర నాయుడు తెలిపారు. విజయవాడలో జరిగిన ఈ కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, పశుసంవర్ధక శాఖ

# రాయలసీమలో 'పసిడి' పంట

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూన్ 23 :**



కర్నూలు జిల్లా ఇక బంగారం ఉత్పత్తికి ప్రధాన వేదిక కానుంది. దేశంలోనే ప్రైవేట్ రంగంలో అతిపెద్ద గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు తుగ్గలి మండలం జొన్నగిరిలో ఏర్పాటైంది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్‌కు ప్రభుత్వం 1,500 ఎకరాల భూమిని కేటాయించగా, మొదటి దశలో 600 ఎకరాల్లో తవ్వకాలు జరగనున్నాయి. ఈ ప్లాంట్ ద్వారా తొలి ఏడాది 400 కిలోలు, వచ్చే ఏడాది నుంచి 900 కిలోల చొప్పున దశల వారీగా ఏడాదికి 2 టన్నుల వరకు బంగారం ఉత్పత్తి చేయనున్నారు.

**భారీ పెట్టుబడులు - రాయల్టీ**

జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రూ.405 కోట్ల పెట్టుబడితో ఈ కర్మాగారాన్ని నెలకొల్పాయి. ఈ ప్లాంట్ ద్వారా 700 మందికి ఉపాధి లభిస్తుంది. ఉత్పత్తి చేసిన బంగారం ధరలో 4 శాతం రాష్ట్రానికి రాయల్టీగా వస్తుంది. దీనివల్ల మొదట తీసే 400 కేజీలకు రూ.57 కోట్లు, 900 కేజీలకు రూ.144 కోట్ల వరకు ప్రభుత్వానికి ఆదాయం రానుంది. ఇందుకు అవసరమైన నీటి కోసం హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా పైపులైన్ ఏర్పాటు చేశారు.

**ప్లాంట్ ప్రారంభోత్సవం**

ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం జొన్నగిరిలో ఈ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. అనంతరం ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్‌కూ శంకుస్థాపన చేయనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే గనిలో ట్రయల్ రన్స్ కూడా విజయవంతంగా పూర్తయ్యాయి. రేపు సీఎం చేతుల మీదుగా ఈ పసిడి ఉత్పత్తి పనులు అధికారికంగా ప్రారంభం కానున్నాయి.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

సీఎం చంద్రబాబు బుధవారం ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11.30 గంటలకు జొన్నగిరికి చేరుకుంటారు. 11.45 గంటలకు ప్లాంట్ మొదటి యూనిట్ ప్రారంభించి, రెండో యూనిట్‌కు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12.20 గంటలకు జొన్నగిరి బహిరంగ సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు పత్తికొండ నియోజకవర్గ పార్టీ నేతలు, కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు.

# రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మ పురస్కారాల ప్రదానం

మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 23 :**

2026 సంవత్సరానికి సంబంధించిన పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మొత్తం 131 పురస్కారాలలో భాగంగా రెండో విడతలో అవార్డు గ్రహీతలకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము వీటిని అందజేశారు. ఈ వేడుకలో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కె.టి. థామస్, నటుడు మమ్ముట్టి, గాయని అల్కా యాగ్నిక్, టెన్నిస్ దిగ్గజం విజయ్ అమృతరాజ్, డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, క్రికెటర్ రోహిత్ శర్మ సహా పలువురు ప్రముఖులు పురస్కారాలు అందుకున్నారు.

**తెలుగు నటులకు పద్మశ్రీ గౌరవం**

ఈ రెండో విడత కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రముఖ తెలుగు చలనచిత్ర నటులు గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్, మాగంటి మురళీ మోహన్ రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నారు. వీరిద్దరూ కళల రంగంలో చేసిన విశేష కృషికి గానూ ఈ విశిష్ట పౌర పురస్కారాలు దక్కాయి. సినీ పరిశ్రమలో హాస్యానికి సరికొత్త అర్థాన్ని ఇస్తూ నాలుగు దశాబ్దాలుగా 286 చిత్రాల్లో నటించిన రాజేంద్ర ప్రసాద్ ఎన్నో నంది అవార్డులతో పాటు కళాప్రపూర్ణ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

**బహుముఖ ప్రజ్ఞాశాలి మురళీ మోహన్**

మరో పద్మశ్రీ గ్రహీత మురళీ మోహన్ కూడా చిత్ర పరిశ్రమలో స్వర్ణోత్సవం పూర్తి చేసుకుని 350కి పైగా చిత్రాల్లో నటించడంతో పాటు జయభేరి బ్యానర్‌పై 25 విలువలతో కూడిన సినిమాలు నిర్మించి నంది అవార్డులు సాధించారు. ఆయన మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ లో కీలక బాధ్యతలు నిర్వహించడమే కాకుండా, ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా సేవలు అందించారు. కళారంగంతో పాటు వ్యాపార, రియల్ ఎస్టేట్ రంగాల్లో రాణించిన ఆయనకు కెఎల్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

**సేవా కార్యక్రమాల్లో అగ్రగామి**

అవార్డు గ్రహీతలు ఇద్దరూ సమాజం పట్ల బాధ్యతతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ పేద పిల్లల చదువులకు, అనాథ శరణాలయాలకు మద్దతు ఇస్తూ ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో సహాయం అందిస్తున్నారు. మురళీ మోహన్ తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య, క్యాన్సర్ నివారణ శిబిరాలు నిర్వహిస్తూ, ప్రతిభావంతులైన పేద విద్యార్థులను ఆదుకుంటున్నారు. 2014లో రాజమండ్రి ఎంపీగా గెలిచిన ఆయన ప్రజాప్రతినిధిగానూ విశేష సేవలందించారు.

# బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం దన్ను

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూన్ 23 :**

విద్యతోనే బీసీలు మరింత ఉన్నత స్థానాలకు చేరుకోగలరనే ఉద్దేశంతో రాష్ట్రంలో కొత్తగా పది మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ కొత్త గురుకులాల్లో 37 మంది చొప్పున ఉద్యోగులను భర్తీ చేయనున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ భేటీలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. బడి బయట ఏ బీసీ బిడ్డా ఉండకూడదనేదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

**గురుకులాల అప్‌గ్రేడేషన్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక వైపు బీసీ హాస్టళ్లు, మరోవైపు ఎంజేపీ గురుకులాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తోంది. మారుతున్న పరిస్థితులకనుగుణంగా సాంకేతిక విద్యకు ప్రాధాన్యమిస్తోంది. ఎంజేపీ గురుకులాల సీట్లకు విపరీతమైన డిమాండ్ ఏర్పడిన నేపథ్యంలో ప్రభుత్వం ఇటీవల ఆరు బీసీ గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసింది. కొత్తవలస, ఆత్మకూరు, గోలగముడి, కలికిరి, ఓనిపెంట, నాసనకోట గురుకులాల్లో ఇప్పటికే తరగతులు ప్రారంభమయ్యాయి.

**నూతన విద్యాసంస్థల ఏర్పాటు**

తాజాగా మంగళవారం జరిగిన కేబినెట్ భేటీలో పది కొత్త గురుకులాల ఏర్పాటుకు మంత్రమండలి ఆమోదం తెలిపింది. ఇచ్చెర్ల, నక్కపల్లి, మాచేర్ల, గిద్దలూరు, గుంతకల్లు, రాయచోటి, పత్తికొండ, మంత్రాలయం, పెనుకొండ, కదిరి ప్రాంతాలలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. వీటిలో ఐదు బాలికల, మరో ఐదు బాలుర పాఠశాలలు ఉంటాయి. ఒక్కో గురుకులంలో 37 బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేసి, ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే తరగతులను ప్రారంభించనున్నారు.

**మంత్రి సవిత ధన్యవాదాలు**

బీసీల విద్యకు ప్రాధాన్యమిస్తూ కొత్తగా పది ఎంజేపీ గురుకుల పాఠశాలల ఏర్పాటుపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ గురుకులాల ఏర్పాటుతో మరింతమంది పేద బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. గత నెలలో

## కోర్టులో భర్తకోసం భార్య వెతికే కథే తెలుసు: విజయ్‌పై ఉదయనిధి వ్యక్తిగతదాడి

మొదటిపేజీ తరువాయి

చెంగల్పట్టు కోర్టులో భర్తకోసం భార్య వెతికే కథ మాత్రమే తమిళనాడు ప్రజలకు తెలుసు" అంటూ ఉదయనిధి చేసిన విమర్శలు చర్చనీయాంశంగా మారాయి. విజయ్ నుంచి విడాకులు కావాలని ఆయన భార్య సంగీత ఫిబ్రవరి 24న చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఆగస్టు 7న తదుపరి విచారణ జరగనుంది.

ఇక, తన ప్రసంగంలో డీఎంకే నేతృత్వంలోని గత ప్రభుత్వంపై విజయ్ (ఎఱయిఖఎ) తీవ్ర విమర్శలు చేశారు. అప్పటి నేతల మాదిరిగా తాము ఎన్నడూ ప్రజాధనాన్ని దోచుకోబోమని చెప్పారు. అలాగే వారసత్వ రాజకీయాల గురించి మాట్లాడారు. "కేవలం ఒక కుటుంబానికే (డీఎంకేను ఉద్దేశిస్తూ) ప్రాధాన్యమివ్వడం మా రాజకీయ విధానం కాదు. తమిళనాడులోని ప్రతి కుటుంబానికి మా సేవలందిస్తాం. అదే మా రాజకీయం. అదే మా పాలనా విధానం" అని పేర్కొన్నారు. అలాగే స్పీకర్ అనుమతితో మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌ను అనుకరించారు. ఆ దృశ్యాలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

# గేట్లు సిద్ధం.. తుంగ'భద్రం'

మొదటిపేజీ తరువాయి

**ప్రాజెక్టు పునరుజ్జీవం**

73 ఏళ్ల క్రితం నిర్మించిన తుంగభద్ర ప్రాజెక్టు రెండు రాష్ట్రాల్లో లక్షల ఎకరాల ఆయకట్టుకు జీవనాడిగా నిలుస్తోంది. అయితే 2024 ఆగస్టులో వచ్చిన వరద ప్రవాహానికి 19వ గేటు కొట్టుకుపోయింది. అప్పటికప్పుడు నీటి వృధాను అడ్డుకునేందుకు ఏపీ ప్రభుత్వ చొరవతో, సీఎం చంద్రబాబు సూచనతో సీనియర్ ఇంజనీర్ కన్నయ్య నాయుడు నేతృత్వం వహించి స్టాప్‌లాక్ గేటును అమర్చారు.

**నిపుణుల కమిటీ నివేదిక**

స్పిల్ వే గేట్లు అన్నీ మార్చాలని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇవ్వడంతో 6 నెలల్లో కొత్తగేట్లను పూర్తి చేసి ఏపీ-కర్నాటక రాష్ట్రాలు ప్రాజెక్టుకు పునరుజ్జీవం పోశాయి. తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా లక్షలాది ఎకరాలకు సాగునీరు, వందల గ్రామాలకు తాగునీరు అందుతోంది. ఇది ఏపీ, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలకు అత్యంత కీలకంగా మారింది.

**లక్షలాది ఎకరాలకు సాగునీరు**

ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే తుంగభద్ర ప్రాజెక్టు కింద 1.46 లక్షల హెక్టార్లకు సాగునీరు అందుతోంది. దీని కుడి కాలువ ద్వారా కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు సాగు నీరందుతోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు భద్రతను ఏపీ-కర్నాటక రాష్ట్రాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గేట్ల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేశాయి. 25వ తేదీన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని హోస్‌పేటలో జరిగే బహిరంగ సభలో వారు పాల్గొంటారు.

# కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

మొదటిపేజీ తరువాయి



అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

# హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపు తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు.

అలాగే, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు. మధ్యాహ్నం 1 గంటకు కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని ఇరువురు మంత్రులు కలవనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేకరించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని కోరనున్నారు. అనంతరం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో సమావేశమై.. యూరియా సరఫరా పెంచాలని మంత్రులు ఉత్తమ్ కుమార్, తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేయనున్నారు.

# రాష్ట్ర సమగ్ర వృద్ధికి క్యాబినెట్ ఆమోదం

**నౌకాశ్రయాల పునర్నిర్వచనం**

జాతీయ నౌకాయాన నిబంధనల ప్రకారం రాష్ట్రంలోని ఓడరేవుల అధికార పరిధిని ప్రభుత్వం పునర్నిర్వచించింది. ఇందులో భాగంగా మచిలీపట్నం పోర్టు పరిధిని 64 కిలోమీటర్ల నుండి 15 కిలోమీటర్లకు, ప్రకాశం జిల్లా రామాయపట్నం పోర్టు పరిధిని 51 కిలోమీటర్ల నుండి 15 కిలోమీటర్ల తీరప్రాంతానికి కుదిస్తూ సవరించిన నోటిఫికేషన్ జారీకి ఆమోదం తెలిపారు. రామాయపట్నం పోర్టు అభివృద్ధి, నిర్వహణ బాధ్యతలను ప్రైవేట్ ఆపరేటర్‌కు అప్పగించేందుకు వీలుగా బిడ్డర్లను ఆహ్వానించనున్నారు. కాకినాడలో పర్యావరణ అనుకూల విమాన ఇంధన ఉత్పాదక కేంద్రం ఏర్పాటు కొరకు సేఫ్ వన్ ఇండియా సంస్థకు మెరిటైమ్ బోర్డ్ భూమిని 30 ఏళ్ల దీర్ఘకాలిక లీజుకు కేటాయించారు.

# చల్మెడ నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి

**జనసముద్ర న్యూస్ రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ ప్రతినిధి జూన్ 23**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ధాన్యం కుంభకోణంపై బిఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్ జిల్లాలో ధాన్యం కుంభకోణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులదే ప్రధాన పాత్రఫోటోలతో సహా ఆధారాలను చూపిన నాయకులు ధాన్యం కుంభకోణంలో ఇప్పటివరకు బయటపడింది రవ్వ అంతే లోతైన విచారణ జరిపితే పెద్ద ఎత్తున అవినీతి గుట్టలు బయటపడతాయిసాక్షాత్తు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వగ్రామంలో ఆయన ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు స్వామి అలియాస్ గడ్డం నర్సారెడ్డి నకిలీ ట్రాక్ షీట్లతో రెండు లారీల ధాన్యం అమ్మినట్లు పోలీసులు నిర్ధారించారులోతైన విచారణ జరిపితే పెద్ద ఎత్తున ధాన్యంతో పాటు మక్కలు కూడా ఇదే తరహాలో నకిలీ పత్రాలు సృష్టించి అమ్మినట్లుగా ఆరోపణలు వస్తున్నాయిఆదికి ముఖ్య అనుచరుడు కావడంతోనే రుద్రంగిలో ప్రత్యేక ధాన్యము మక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేశారునియోజకవర్గ కేంద్రం వేములవాడలో కాకుండా రుద్రంగిలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడమే ఆయనకు సన్నిహితుడిగా ఉన్నాడని నిర్ధారణ అయిందిధాన్యం కుంభకోణం వెనక ఉన్న పాత్రధారులు సూత్రధారులు ఎవరుమలకపేట శ్రీనివాస్ రుద్రంగి స్వామి అలియాస్ నర్సారెడ్డి కాంగ్రెస్ అనుచరులు అనడానికి ఇదిగో సాక్ష్యందొంగలు దొరికాక ఇప్పుడు మా వాళ్లు కాదని తప్పించుకుంటూ బీసీ బిడ్డ ఎదుగుతే చూడలేక ఆరోపణలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారురైతులు ఆరుగాలం పండించిన పంటను కొనడానికి రాని చేతులు కోట్లాది రూపాయల కుంభకోణాలకు ముందుకు వచ్చాయిమొత్తం అవినీతి వ్యవహారం కోట్లలో జరిగిందిఇప్పటికీ ధాన్యం గోదాముకు తరలించిన రైతులకు సంబంధించిన ట్రాక్ సీట్లు ఇప్పటికీ రాలేదుజిల్లాలో రైతులు ఆందోళనలో ఉన్నారుకష్టపడి పండించిన పంటను గద్దల్ల తన్నుకపోయినా వారిని కాపాడాలని చూస్తున్న పెద్దలు ఎవరు మొత్తం అవినీతి వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు జరిపించి ప్రభుత్వ విప్ నిజాయితీని చాటుకోవాలిస్కాములు కాంగ్రెస్ తోనే సాధ్యంబినామీ పేర్లతో నకిలీ పత్రాలు సృష్టించి ధాన్యం అమ్మిన వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం





రేపిందిఅసలు గోదాములోకి ధాన్యం రాకుండానే పక్క దారి పట్టించిన తీరు చూస్తేనే అర్థమవుతుందికొనసాగుతున్న పోలీస్ విచారణలో అడ్డం కూడా లేకుండా కొనసాగితే మరిన్ని అవినీతి కుంభకోణాలు బయటపడతాయి విచారణకు అడ్డుపడుతూ అక్రమార్కులను కాపాడేందుకు ప్రయత్నిస్తే రైతుల ఉసురు తలిగిపోతారుబీసీ బిడ్డ ఎదుగుదలను చూసి ఎవ్వరు కూడా బాధపడతలేరుబీసీ బిడ్డగా ఈ ప్రాంత ఎమ్మెల్యే గా ఉన్న ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి వస్తే కూడా స్వాగతిస్తాంమంత్రి పదవి వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని మేము కూడా భావిస్తాంఅవినీతి జరిగినప్పుడు నిష్పక్షపాతంగా జరగాల్సిన విచారణలకు సహకరిస్తే సరిపోతుంది వచ్చిన మహోన్నతమైన పదవిని దాని ప్రజల సేవలకు నిజాయితీగా అందిస్తే ఎవరు కూడా ప్రశ్నించరుగుమ్మడికాయల దొంగలు అంటే భుజాలు తడుముకున్నట్లుగా ఉంది కాంగ్రెస్ తీరుపత్రికల్లో వచ్చిన కథనాలను సామాజిక మాధ్యమాలలో పెడితే బిఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారు చందుర్తి మండలంలోని బండపల్లి గ్రామానికి చెందిన దివ్యాంగు కూడా అని కూడా చూడకుండా రాత్రి పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాంజరిగిన తప్పులను కూడా తప్పులుగా ఉన్నాయని చెబితే పోలీసుల ద్వారా వేధిస్తున్న తీరు ప్రజలు గమనిస్తున్నారు కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోం బిఆర్ఎస్ పార్టీ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మా పార్టీ నాయకులపై కూడా ఇష్టానుసారంగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెడుతున్న తీరు పోలీసులకు కనిపించడం లేదాఎవరో చెప్పారని వేధిస్తే తప్పకుండా దానికి తగిన మూల్యం చెల్లించక తప్పదురామ్మోహన్ రావు కొలనూరు సింగిల్ విండో చైర్మన్ధర్మారం కొలనూరు నుంచి పంపిన లారీ నెంబర్ (టీజీ 05 ఖాూ 5999) 815 బస్తాల ధాన్యం తరలించాంఇదే లారీలో మలకపేటకు దొంగతనంగా బస్తాలు వచ్చాయిమా సింగిల్ విండో పరిధిలో తరలించిన మూడు లారీల ధాన్యానికి అధికారుల నుంచి ట్రక్ సీట్లు తిరిగి రాలేదు రైతులు ఆందోళన చెందుతున్నారుకిషన్ రావు సనుగుల సింగిల్ విండో చైర్మన్రుద్రంగిలో డీసీఎంఎస్ కౌంటర్ గడ్డం స్వామి అలియాస్ నరసారెడ్డికి ఇప్పించింది ఆది శ్రీనివాస్ కాదాఏడు సంవత్సరాలుగా మేము సేవలందిస్తున్న అదనంగా ఆయన అంత అనుచరుడికి ఇప్పించారురెండవ కౌంటర్ ఏర్పాటు చేయడం రైతులకు సేవ చేయడం అభినందనీయమేఈరోజు ధాన్యం కుంభకోణం జరిగిన తీరు ఆది శ్రీనివాస్ అనుచరుడుగా తేలింది ప్రత్యేక కౌంటర్ ఇందుకోసమే ఇప్పించారా మక్కల కొనుగోలు కేంద్రం కూడా ఆయనకే ఇప్పించడమేనుక అసలు కథ ఏమిటినియోజకవర్గ కేంద్రంలో కాకుండా రుద్రంగిలో ఆది శ్రీనివాస్ అనుచరుడు స్వామికి ఇప్పించడం వెనక ఇందులో కూడా పెద్ద ఎత్తున కుంభకోణం జరిగినట్లు తెలుస్తోందిఈ సమావేశంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ అరుణా రాఘవరెడ్డి ప్యాక్స్ చైర్మెన్లు జలగం కిషన్ రావు రామ్మోహన్ రావు తిప్పని శ్రీనివాస్ మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు సీనియర్ నాయకులు గడ్డం హన్మండ్లు గోసుకుల రవి దప్పుల అశోక్ వెంగళ శ్రీకాంత్ గౌడ్ వాసాల శ్రీనివాస్ చంద్రయ్య గౌడ్ పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్ సిరిగిరి చందు గోలి మహేశ్ మండల నాయకులు జంకె శ్రీనివాస్ రెడ్డి పసుల అంజి సర్పంచ్ శరత్ అరవింద్ ఉప సర్పంచ్ బాబు నాయకులు మహేందర్ జవ్వాజి దేవయ్య పట్టణ నాయకులు సుంకపాక రాజు కనకయ్య మంత సందీప్ జంగిటి సంజీవ్ ప్రేమ్ చారి దేవరాజు అశోక్ పబ్బ మహేష్ నాగుల రాము దమ్మ భాస్కర్ మిరియాల సంతోష్ అల్లాడి రమేష్ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ఎల్నీనో ప్రభావం

- వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా పంటలు
- విత్తన మేళాలో రైతులకు సూచనలు చేసినజిల్లా కలెక్టర్ హైమావతి

**జన సముద్రం న్యూస్, కోహెడ జూన్ 23:(కోహెడ ప్రసాదరావు)**

జిల్లాలో ఎల్ నీనో ప్రభావం మొదలైందని నీటి లభ్యత ఉన్న రైతులు సన్న వడ్లను పండించాలని, వర్ష బావ లోటు ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, కూరగాయలు మాత్రమే వెయ్యాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల రైతువేదికలో వ్యవసాయ శాఖ వారు నిర్వహించిన విత్తన మేళ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా అన్ని రైతు వేదికలలో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి రాష్ట్ర రైతాంగానికి నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలని ఉద్దేశంతో రాష్ట్ర మొత్తంలో అన్ని రైతు వేదికలలో సబ్సిడీతో జూన్ 23 నుండి జూన్ 30 తేదీ వరకు విత్తనాల పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,భారత వాతావరణశాఖ ఎల్ నీనో





ప్రభావం మొదలైందని హెచ్చరించడం జరిగిందని దీని వలన వర్షాభావ పరిస్థితులు ఉంటాయని అనుకూలమైన వర్షాలు ఉండవని ఎక్కువ శాతం రైతులు వరి పండిస్తున్నారని దీనికి సక్రమమైన సమయంలో వర్షాలు లేకపోవడం వలన పంట ఎండిపోయి దిగుబడి తగ్గుతుందని కాబట్టి వ్యవసాయ శాస్త్రవేత్తలు కొన్ని రకాల విత్తనాలను ఎంపిక చేస్తారని నీటి పారుదల ఎక్కువ ఉన్న రైతులు సన్న వరి పండించాలని ఏడు రకాల సన్నవడ్ల విత్తనాలను వేసుకోవాలని సూచన చేయడం జరిగింది. వర్షా భావ పరిస్థితిలో ఉన్న ప్రాంతాల్లో పప్పు దినుసులు, నూనె గింజలు, కంది, మినుము, పెసర, మిల్లెట్స్, కూరగాయలు ఇలాంటివి అన్ని కూడా పండించాలి తెలియజేయడం జరిగిందని తెలిపారు. వర్షాభావ పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటికీ కూడా నారుమడులు కూడా వేసుకోలే కాబట్టి మనకున్న వనరులను దృష్టిలో ఉంచుకొని వాతావరణం అనుకూలించే పంటలను పండించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేయడం కోసం అన్ని రైతువేదిక లో విత్తనాలు కొనుగోలు చేయడం జరుగుతుందని విత్తన మేళ ఈరోజు నుండి 30వ తారీకు వరకు కొనసాగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్లస్టర్ పరిధిలోని రైతు చిన్ని శ్రీనివాస్ రెడ్డి 10 ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో పూర్తి సంప్రదాయబద్ధంగా ఏలాంటి రసాయనాలు వాడకుండా పండిస్తున్న అరటి, పొప్పాయి, కోకో, మునగ తోటలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వ్యవసాయ క్షేత్రంలో కలియ తిరిగారు. రసాయనాలు వాడకుండా ఎరువుల తయారీ విధానాన్ని, సూక్ష్మ నీటి సరఫరా గూర్చి రైతు వివరించారు. ఇలాగే సంప్రదాయబద్ధంగా చేస్తున్నందుకు అభినందిస్తూ జిల్లా రైతాంగానికి ఒక ఆదర్శంగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏఓ స్వరూప రాణి, ఏఈఓ మీరా, సర్పంచ్లు అమ్ములు వెంకటయ్య, మౌనిక నరేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సృజన సంపత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నాపత్రాల లీకేజీ పరీక్షల రద్దుపై భారీ నిరసన మానవహారం నిర్వహించిన డీసిసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న

**జనసముద్రం న్యూస్: జూన్ 23 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి**

ఉబ్బనపల్లి ప్రసాద్ కొత్తగూడెం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతు ప్రశ్నాపత్రాల లీకేజీ పరీక్షల రద్దు ఘటనలకు నిరసనగా డీసీసి అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన సభ మానవహారం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది

కొత్తగూడెం విద్యానగర్ కాలనీ నుండి సూపర్ బజార్ వరకు పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు అనంతరం సూపర్ బజార్ సెంటర్లో మానవహారం గా ఏర్పడి నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ పేపర్ లీక్ దొంగలను అరెస్ట్ చేయాలి అని విద్యార్థుల కలలు కూల్చొద్దు అంటూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే భారతరఫ్ చేయాలని కోరారు సంవత్సరానికి రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన హామీని తుంగలో తొక్కుతూ విద్యార్థుల భవిష్యత్తు జీవితాలతో చెలగాటమాడుతున్న మోడీ విద్యార్థులకు వెంటనే క్షమాపణ చెబుతూ వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ ను మంత్రివర్గం నుంచి సస్పెండ్ చేయాలని కోరారు






ప్రతి ఏటా ప్రశ్నాపత్రాలు లీకవడం లక్షల మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివినా పరీక్షలు రద్దవడం దారుణం అన్నారు ఇది విద్యా వ్యవస్థను నాశనం చేసే కుట్ర అని బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి లీకేజీ వెనుక ఉన్న మాఫియాను కఠినంగా శిక్షించి పరీక్ష లు రాసిన ప్రతి విద్యార్థికి న్యాయం జరగెలా వాళ్ల కష్టానికి తగ్గ ఫలితం అలాగే రద్దైన పరీక్షలు వెంటనే నిర్వహించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సీసీటీవీ స్ట్రాంగ్ రూమ్ భద్రత కఠిన చట్టాలు అమలు చేయాలి అని డిమాండ్ చేశారు అలాగే కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ భవిష్యత్తులో పార్టీ తరుపున ప్రతి విద్యార్థికి అండగా మేమున్నాం అని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా అధ్యక్షులు తోట దేవి ప్రసన్న డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత కుమారి ప్రసన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురళి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గద్దల రమేష్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి వై శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు జానీ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఎం ప్రసాద్ బాబు పైడా రాజేంద్రప్రసాద్ కోధుమూరు శ్రీనివాస్ లోశెట్టి నాగార్జున జిల్లా కార్యదర్శులు నూకల రంగారావు ఆన్తోటి పాల్ కొత్తగూడెం టౌన్ చుంచుపల్లి సుజాతనగర్, లక్ష్మీదేవి పల్లి పాల్వంచ మండలాల అధ్యక్షులు పరమేష్ యాదవ్ భువన సుందర్ రెడ్డి అజయ్ కుమార్ సునీల్ దేవరగట్ల ప్రసాద్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సత్తిరెడ్డి చింతలపూడి రాజశేఖర్ నాగేశ్వరరావు కార్పొరేటర్లు సర్పంచులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి ఎస్పీ రోహిత్






**జనసముద్రం న్యూస్ జూన్: 23 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:**

ఉబ్బనపల్లి ప్రసాద్ పాల్వంచ గురుకుల పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీదేవిపల్లి గ్రామంలో గల బాలుర గురుకుల పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పి రోహిత్ రాజు పాఠశాల విద్యార్థుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల పరిధిలో మొక్కలు నాటారు అనంతరం మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక లాంటివారు అని క్షణకాలపు ఆనందం కోసం మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును తల్లిదండ్రుల ఆశలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని మాదక ద్రవ్యాల వల్ల శారీరకంగా మానసికంగా ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేశారు విద్యార్థులు స్నేహితుల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని వైజ్ఞానిక పరిజ్ఞానం పిల్లలకు అవసరమని సినిమాలలోని మంచిని గ్రహించి చెడుని వదిలేయాలని చదువుల్లో లేదా వ్యక్తిగత జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనానికై క్రీడలపై ఆసక్తి చూపాలని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పిల్లల ప్రవర్తన కదలికలను గమనిస్తూ ఉండాలని సూచనలు చేశారు

అనంతరం సైబర్ నేరాల గురించి మాట్లాడుతూ అత్యాశకు పోయి త్వరితగతిన డబ్బును సంపాదించాలనే ఆలోచనతో చాలామంది సైబర్ నేరాల బారిన పడి కష్టపడి సంపాదించిన నగదును కోల్పోతున్నారని చదువుకున్నవారే ఎక్కువమంది సైబర్ నేరాలు బారిన పడుతున్నారని తెలిపారు ఓటీపి ట్రాప్ ఆన్లైన్ ట్రేడింగ్ సోషల్ మీడియాల ద్వారా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల గురించి వివరించారు

విద్యార్థినులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని మహిళల భద్రతపై పలు సూచనలు చేశారు మహిళలకు విద్యార్థినులకు రక్షణగా జిల్లాలో షీ టీమ్స్ పనిచేస్తున్నాయని అత్యవసర సమయాల్లో 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని సూచనలు చేశారు అనంతర రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని హెల్మెట్ వినియోగం సీటు బెల్ట్ ప్రాధాన్యత డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు డ్రంక్ అండ్ డ్రైవ్ ర్యాష్ డ్రైవింగ్ సెల్ఫోన్ డ్రైవింగ్ రాంగ్ రూట్ సిగ్నల్ జంపింగ్ ఓవర్ లోడ్ వలన కలిగే ప్రమాదాల గురించి వివరించారు సుమారు 300మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పి ఆర్ సతీష్ కుమార్ ఎస్బిఐ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ పాల్వంచ సీఐ సతీష్ ఎక్సైజ్ సీఐ ప్రసాద్ పోలీసు అధికారులు పాఠశాల మరియు కళాశాల అధ్యాపకులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# టిజిపిఎల్ వేలంలో

## మెదక్ ఫాల్కన్స్ జట్టు కు ఎంపికైన క్రికెటర్ కుంట రాహుల్





**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 23**

టిజిపిఎల్ వేలంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన క్రికెటర్ కుంట రాహుల్ మెదక్ ఫాల్కన్స్ జట్టు కు ఎంపికయ్యారు, హెచ్ సి ఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రీమియర్ లీగ్ టి జి పి ఎల్ వేలంలో రాష్ట్రవ్యాప్తంగా 6,000 మంది క్రికెటర్లు పాల్గొనగా, వారిలో 160 మందిని 8 జట్లకు ఎంపిక చేశారు, అందులోరాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది కుంట శ్రీనివాస్ పద్మ దంపతుల కుమారుడు కుంట రాహుల్ ఎంపికయ్యారు, ఆయనను టి జి పి ఎల్ వేలంలో రూ.75,000కు మెదక్ ఫాల్కన్స్ జట్టు ఎంపిక చేసుకుంది, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఐపీఎల్ తరహాలోనే తెలంగాణలో టీజీపీఎల్ నిర్వహించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే హైదరాబాద్, వరంగల్ సహా మొత్తం 8 టీమ్‌లను ఏర్పాటు చేసింది. హైదరాబాద్, వరంగల్, రంగారెడ్డి, మెదక్, కరీంనగర్, నల్గొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్ టీమ్‌లు ఈ టీజీ20 లీగ్ పోటీ పడనున్నాయి. జూన్ 20వ తేదీన తొలి మ్యాచ్ జరిగింది . జూలై 11వ తేదీన ఫైనల్ నిర్వహించనున్నారు. ఈ క్రమంలోనే టీజీ20 టీమ్‌ల బిడ్‌లను కూడా హెచ్‌సీఏ తెరిచింది. ఇక ఈ లీగ్‌లో ఆడే క్రికెటర్లకు సంబంధించిన వేలాన్ని జూన్ 7వ తేదీ నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లాలోని క్రీడాభిమానులు, యువ క్రికెటర్లు ఆనందం వ్యక్తం చేస్తూ కుంట రాహుల్‌కు అభినందనలు తెలియజేస్తున్నారు. రాహుల్ ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు

# విత్తన మేళను ప్రారంభించిన చైర్మన్ పత్యనాయక్.

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్ రైతు వేదికలో విత్తన మేళా ను ప్రారంభించిన ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ ఓ వైస్ చైర్మన్ గీతా ఆచారి,మంగళవారం ఆమనగల్ మండలం ఆమనగల్ రైతు వేదికలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా వరి సన్న రకాలయినటువంటి =చీ=-15048, తెలంగాణ సోనా, ఖచీవీ-1638, ఎమీ సోనా, ఔ+ూ-44, ఖచీవీ-7715, ధీూ-5204, అదేవిధంగా, మొక్కజొన్న, జొన్న, పప్పు దినుసులు నూనె గింజలు కూరగాయల విత్తనాలు, నానో యూరియా నానో డీఏపీ వంటి ఎరువులను రైతులకు కొనుగోలు చేయడానికి ప్రదర్శించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతులకు అందుబాటులో ఉండేలా విత్తనాలను 23 వ తారీకు నుండి 30 వ తారీకు వరకు రైతువేదికలలో ఇవ్వడం జరుగుతుందని కాబట్టి రైతులందరూ వ్యవసాయ అధికారుల సలహా సూచనలు తీసుకొని మంచి దిగుబడి నిచ్చే రకాలను తీసుకొని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత , చింతలపల్లి సర్పంచ్ యాదయ్య , మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, డీలర్లు వెంకటయ్య, సందీప్, చంద్ర మౌలిత్, ఆమనగల్ వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్, వ్యవసాయ విస్తరణ అధికారులు నికిత , ప్రభావతి, మీనాక్షి, భూదేవి మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు

# చెన్నూర్ నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలు,

- రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 23, 2026: మంచిర్యాల**





జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో అన్ని రంగాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లాలోని కోటపల్లి మండలం లింగన్నపేట, ఏదుల బంధం, సిర్స, రొయ్యలపల్లి, ఆల్గాం, వెంచపల్లి గ్రామాలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీల పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి, డి.సి.సి. అధ్యక్షుడు, పి. రఘునాథ్ రెడ్డి లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేకానంద, మాట్లాడుతూ చెన్నూర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాలలో సి.సి. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రతి గ్రామానికి 10 లక్షల చొప్పున కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. లింగన్నపేట గ్రామంలో గతంలో 14 నూతన విద్యుత్ పోల్స్, 4 బోర్ వెల్స్ పనులను దాదాపు 20 లక్షల రూపాయల ఈజీఎస్, ఎస్.డి.ఎఫ్. నిధులతో చేపట్టి ఇప్పుడు 10 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఏదుల బంధంలో 15 లక్షల రూపాయల ఎస్.డి.ఎఫ్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో పనులు చేపట్టడం జరిగిందని, ఆల్గాం, వెంచపల్లి, జనగాం గ్రామాలలో 10 లక్షల రూపాయల చొప్పున కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డులు అందించి సన్నబియ్యం అందించడం జరుగుతుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా చెన్నూర్ నియోజకవర్గ పరిధిలో 2 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేయడం జరుగుతుందని, 200 కోట్ల రూపాయల వ్యయంతో సి.సి. రోడ్లు, మురుగునీటి వ్యవస్థ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 100 కోట్ల రూపాయల వ్యయంతో అమృత్ 2.0 పథకం ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించేందుకు నీటి ట్యాంకులు, పైపులైన్ల ఏర్పాటు పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. 46 కోట్ల రూపాయల వ్యయంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, వృత్తి విద్య కోర్సులు అందించి ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేయడంతో పాటు విదేశాలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చెన్నూర్ లో నీటి వనరుల ఏర్పాటుకు 40 కోట్ల రూపాయలతో ప్రత్యామ్నాయ పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వైద్య రంగ బలోపేతం దిశగా కృషి చేస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, 23 మంది వైద్యులను నియమించి చెన్నూర్ లో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని త్వరలో ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నామని, మందమర్రి ప్రాంతంలో 50 పడకల ఆసుపత్రి పున: ప్రారంభానికి ప్రతిపాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. సింగరేణి సంస్థను లాభాల బాటలోకి తీసుకువచ్చి 11 వేల కోట్ల రూపాయల లాభాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఇసుక మాఫియా నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, సి.సి. కెమెరాలు, వే బ్రిడ్జిల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఆల్గాం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు, మూత్రశాలలు, విద్యుత్, ఇతర మరమ్మత్తు పనులపై అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో "సే నో టు డ్రగ్స్" కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు, యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, జిల్లాలో మాదక ద్రవ్యాలు, గంజాయి విక్రయాలపై పోలీసు శాఖ అధికారులు సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాపుల పక్షపాతి జగన్‌మోహన్ రెడ్డి

- డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ

**నరసాపురం జూన్ 23 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**



కాపుల పక్షపాతిగా వ్యవహరించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి ని విమర్శించే స్థాయి లేదని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ (చిన్న)తీవ్రంగా విమర్శించారు. నరసాపురంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ పాలనలో కాపు సామాజిక వర్గానికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో 5 శాతం కాపుల రిజర్వేషన్లను రద్దు చేసినప్పుడు వైసీపీ కాపు నేతలు ఏమయ్యారని ప్రశ్నించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో కాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగుతోందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గుర్తించారని వ్యాఖ్యానించారు. జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ విమర్శలు చేసే ముందు తన పాలనలో జరిగిన పరిణామాలను సమీక్షించుకోవాలని చాగంటి మురళీకృష్ణ సూచించారు. కాపు సమాజం సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని ఆయన తెలిపారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండి

- అంతర్జాతీయ గాంధీ పథం అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి.

**జనసముద్రం న్యూస్ జూన్ 23 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రతిపక్షాల విమర్శలు తిప్పి కొట్టాలంటే శిక్షణ తరగతుల ద్వారా మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కేడర్ను సమాయత్తం చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ కు అంతర్జాతీయ గాంధీ పథం అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు

మధ్యప్రదేశ్ రాష్ట్రం నుండి బిజెపి కుట్ర పూరిత రాజకీయాల వల్ల రాజ్యసభ సభ్యత్వాన్ని కోల్పోయిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ ను అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షులు డా.భూశిరెడ్డి శంకర్ రెడ్డి కలిసి విచారం వ్యక్తం చేశారు. బిజెపి కుట్రపూరిత రాజకీయాలను దేశ ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని మట్టుపెట్టి రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడతారని డా.భూసిరెడ్డి శంకర్ రెడ్డి ఉద్ఘాటించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి గా చూడటం కోసం రాష్ట్రవ్యాప్తంగా గాంధీ పథం కార్యాచరణ రూపొందించి పనిచేస్తుందని ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ కు డా.బూసిరెడ్డి శేఖర్ రెడ్డి వివరించారు. కొత్తగూడెం గాంధీ పదం కన్వీనర్ చింతలచెరువు గిరిశం కూడా డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి తో పాటు పాల్గొన్నారు.

# సుడిగాలి పర్యటన చేసిన ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి

- రూ.9 కోట్లతో నిర్మించిన పాఠశాల భవనాల ప్రారంభోత్సవాలు
- కారంపూడి నుంచి మొదలుకానున్న పర్యటన

**జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 23;**



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణకదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బుధవారం పర్యటించనున్నారు. ముందుగా కారంపూడి మండల కేంద్రంలోని రూ. 7.55 కోట్ల నిధులతో కస్తూర్బాగాంధీ, గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల నందు నూతనంగా నిర్మించిన అదనపు తరగతి, అదనపు వసతి గృహాల గదులను ప్రారంభిస్తారు. అనంతరం దుర్గి మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల నందు రూ. 1.55 కోట్లతో నూతనంగా నిర్మించిన అదనపు వసతి గృహ గదులను ప్రారంభిస్తారు. ఆ తరువాత మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల నందు రూ.27 లక్షల నిధులతో పేషెంట్స్ వెయిటింగ్ రూమ్, పార్కింగ్ షెడ్డు, అంబులెన్స్ షెడ్డు, బయో మెడికల్ వేస్ట్ రూం వంటి నూతన నిర్మాణాలను ప్రారంభిస్తారు. చివరగా వినాయకుని గుట్టపై రూ.77 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని మంగళవారం శాసనసభ్యుల వారి కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతరం విజయపూరిసౌత్ పరిధిలో నిర్మాణ దశలో ఉన్న జల్ జీవన్ మిషన్ వాటర్ గ్రిడ్, బుద్దిస్ట్ ఎక్సపీరియన్స్ సెంటర్ ల నందు జరుగుతున్న పనులను పర్యవేక్షించి, రివర్స్ వ్యూ గెస్ట్ గౌస్ నందు ఫారెస్ట్, పర్యటక, జల్ జీవన్ మిషన్ అధికారులతో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి లు సంయుక్తంగా సమీక్ష సమావేశం నిర్వహిస్తారని వెల్లడించింది.

# హైవే నడి రోడ్డుపై ప్రమాదకరంగా ఉన్న గుంత పట్టించుకోని ఆర్ అండ్ డబ్ల్యు అధికారులు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంద్లే శ్రావణ్ కుమార్**




జూన్ 23 ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలంలోని బీర్సాయిపేట్ గ్రామ సమీపంలో ఉన్న మంచిర్యాల టు ఆదిలాబాద్ వెళ్లే హైవే రహదారిపై సుమారుగా ఒకటిన్నర కిలోమీటర్ల దూరం వరకు నడిరోడ్డుపై పెద్ద పెద్ద గుంతలతో గత మూడు సంవత్సరాలుగా ఎన్నో ప్రమాదాలకు గురవుతున్నాయని తెలిసి కూడా అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా ఆర్ అండ్ డబ్ల్యు అధికారులు మరియు జిల్లా యంత్రాంగం స్పందించి వెంటనే మంచిర్యాల టూ ఆదిలాబాద్ వెళ్లే హైవే రహదారిని మరమ్మత్తులు చేసి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని అటు ఓట్నూర్ ఇటు జన్నారం కడెం ప్రాంతాల ప్రజలు అధికారులను కోరుతున్నారు

# సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జూన్ 23, 2026: మంచిర్యాల**

జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మొతిరాం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి గూడూరి శ్రీనివాస్ రావు,లతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో ఈ నెల 25వ తేదీ నుండి జూలై 24వ తేదీ వరకు చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ప్రతి ఓటరుకు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారం అందిస్తారని, సంబంధిత ఓటరు నింపిన ఫారాలను తిరిగి బూత్ స్థాయి అధికారులు సేకరించి వాటి వివరాలను ఎప్పటికప్పుడు యాప్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో ఎలాంటి పొరపాటులకు తావు లేకుండా బూత్ స్థాయి ఏజెంట్లు సహాయ సహకారాలు అందించాలని, తహసిల్దార్లు, సూపర్వైజర్లు, జిల్లా యంత్రాంగం సమగ్ర సవరణ ప్రక్రియను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, తమ బూత్ స్థాయి ఏజెంట్లు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో గంజాయి పట్టివేత.. యువకుడు అరెస్ట్

**ఎల్కతుర్తి జూన్ 23(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం గ్రామ శివారులో గంజాయితో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.సీఐ పులి రమేష్ తెలిపిన వివరాల ప్రకారం, సోమవారం సాయంత్రం సుమారు 5 గంటలకు రిలయన్స్ గ్యాస్ సమీపంలో దండేపల్లి గ్రామానికి చెందిన చిలుకా సిద్దు (20) అనుమానాస్పదంగా కనిపించగా, ఎస్సై నరసింహారావు తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకుని తనిఖీ చేశారు. అతని వద్ద సుమారు 97 గ్రాముల గంజాయి సుమారు 5000 వేల రూపాయలు ఉన్న గంజాయి లభించింది.మహారాష్ట్రలోని బల్లార్షా జిల్లా నుంచి గంజాయిని కొనుగోలు చేసి ఇంటికి తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.

# ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారుల పిలుపు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూన్ 23**





ఈరోజు మల్కాజిగిరి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సవివరంగా చర్చించారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, అన్ని కార్యకలాపాలను నిర్ణీత గడువులో పూర్తి చేయడం, అలాగే సంబంధిత అన్ని వర్గాల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగుపరచి ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సూచనలు సంబంధిత అధికారులకు జారీ చేయబడినవి.

ఈ సమావేశానికి డిప్యూటీ కమిషనర్ శ్రీమతి జకియా సుల్తానా , డిప్యూటీ కమిషనర్ పి. బోగీశ్వరులు, సహాయ మున్సిపల్ కమిషనర్ అజయ్, సహాయ మున్సిపల్ కమిషనర్ బి. దయానంద్, సహాయ మున్సిపల్ కమిషనర్ ఎం. జగదీశ్వర్ రెడ్డి, సహాయ మున్సిపల్ కమిషనర్ పి. నరసింహ రెడ్డి, ఓటరు నమోదు అధికారి మరియు సహాయ మున్సిపల్ కమిషనర్ ఎన్. యాదగిరి, అలాగే వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు జిల్లెల అనసూయమ్మ ఐదో వర్ధంతి సందర్భంగా 23,24, రెండు రోజులు అద్భుత అన్నదానం

**రైల్వే కోడూరు జలసముద్రం న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు**




ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు టౌన్ నివాసులు కీర్తిశేషులు జిల్లెల అనసూయమ్మ ఐదవ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు జిల్లెల సురేంద్రబాబు కోడలు జిల్లెల సునీతమ్మ ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని కాశీనగరం అప్పారావు సర్కిల్ జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు 23 సాయంత్రం ప్రత్యేక అన్నదానం జరిపించారు 24 తేదీల నందు అద్భుత అన్నదానం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు 24. 06.2026 మధ్యాహ్నం ప్రత్యేకమైన అద్భుత అన్నదాన కార్యక్రమంలో చైర్మన్ మాన్యశ్రీ పాణ్యం సుబ్రమణ్యం స్వామి ప్రత్యేకంగా పాల్గొని వారి చేతుల మీదుగా వడ్డిస్తారని ఆశ్రమ బృందం ప్రత్యేకంగా తెలిపారు.

# అప్పుల బాధ పడలేక మాజీ సర్పంచ్ ఆత్మహత్య

### --వ్యవసాయ బావి వద్ద ఉరి వేసుకుని బలవన్మరణం

జన సముద్రం న్యూస్ కోహెడ జూన్ 23:( కోహెడ ప్రసాదరావు)

అప్పుల బాధ తాళలేక ఓ మాజీ సర్పంచ్ బలవన్మరణానికి పాల్పడ్డ ఉదంతం ఇది. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్ గ్రామ సర్పంచ్ పిట్టల సంపత్ ఈ ఘాతకానికి పాల్పడ్డారు. ఈ సంఘటన దరిమెల గ్రామంలో విషాద ఛాయలు అల్ల కొన్నాయి. మంగళవారం తన వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. 2014, 2019 సంవత్సరాల్లో మహమ్మదాపూర్ గ్రామ సర్పంచిగా ఎన్నికై ప్రజలకు ఉత్తమ సేవలు అందించి మంచి పేరు సంపాదించుకున్నారు. ఈ సమయంలో గ్రామ అభివృద్ధి కోసం తన సొంత ఖర్చుతో అభివృద్ధి పనులు చేసినట్లు, వీటి బిల్లులు సకాలంలో అందక అప్పుల పాలైనట్లు సమాచారము. గ్రామ అభివృద్ధికి గాను మంజూరైన పలు అభివృద్ధి పనులలో తన సొంత ఖర్చులతో పనులు పూర్తి చేసిన ప్రభుత్వము నుండి రావాల్సిన బకాయిలు చెల్లింపు కాకపోవడంతో బయట తాను తెచ్చిన అప్పుకు మిత్తేలు అధికమై అప్పుల భారం పెరగడంతో పైగా ఈ మధ్యకాలంలో అప్పుడు చెల్లించాలని ఒత్తిడి పెరగడంతో ఈ ఘాతకానికి పాల్పడినట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారు. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఈయన మరణ వార్త తెలుసుకొని గ్రామస్తులు సన్నిహితులు ,చుట్టుపక్కల గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచ్ లు ,మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చుతన్నారు.



ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డమహమ్మదాపూర్ మాజీ సర్పంచ్ పిట్టల సంపత్

మాజీ సర్పంచ్ ప్రతిపట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

### మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ ది ఆత్మహత్య కాదు ప్రభుత్వ హత్య చౌటపల్లి మాజీ సర్పంచ్ గద్దల రమేష్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మాదాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటనకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఒకరకంగా ఇది ప్రభుత్వం హత్యగా భావించాల్సిందేనని చౌటపల్లి మాజీ సర్పంచ్ గద్దల రమేష్ అన్నారు. మహమ్మదాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన ఆత్మహత్యచేయనుకోవడం చాలా బాధాకరంఅని,తను సర్పంచ్ గా చేసిన హయాంలో లక్షల రులు అప్పులుగా తెచ్చి గ్రామ అభివృద్ధి కోసం వెచ్చిస్తే బిల్లులు రాక భూమి, పండ్ల తోట అమ్మిన కూడా అప్పులు చెల్లించలేక మనస్తాపం చెంది మంగళవారం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని తెలిపారు.మాజీ సర్పంచ్ మరణం ముమ్మాటికీ ప్రభుత్వ హత్య యేనని ఆయన ఆరోపించారు. గతంలో పెండింగ్ బిల్లుల కోసం హైకోర్ట్ కి వెళ్లి కేసు వేయడం జరిగిందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించక పోవడం దురదృష్టకరమని అన్నారు.పెండింగ్ బిల్లులు చెల్లించాలని చివరగా హుస్నాబాద్ ఏసీపీ ఆఫీస్ ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు పాలపడడం జరిగిన హుస్నాబాద్ ఏసీపీ సదానందం, లోకల్ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించకపోవడం విచారకరమని ఆవేదన చెందారు. ఇప్పటికైనా మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ కు సంబంధించిన పెండింగ్ బిల్లులు చెల్లించి,50లక్షల రులు ఎక్స్‌గ్రేసియా చెల్లించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ స్పష్టం చేశారు.అలాగే మిగితా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు కూడా విడుదల చేయాలని లేకుంటే వారు సైతంఆర్థిక ఇబ్బందులను తట్టుకోక ఏదైనా చేసుకోవాలనే ఆలోచన వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. మాజీ సర్పంచుల బిల్లులు చెల్లించి మాజీ సర్పంచుల కుటుంబాలను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అలాగే స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతున్నామని ఆయన అన్నారు.

# మాతృ మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ

- గర్భిణీలకు సకాలంలో వైద్య సేవలు అందించాలి: ఫైజాన్ అహ్మద్
- రిఫరల్ సేవలు, 102 అంబులెన్స్ వినియోగంపై ప్రత్యేక దృష్టి

జిల్లాలో మాతృ మరణాలను పూర్తిగా నివారించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మేడ్చల్-మల్కాజిగిరి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మాతృ మరణాల సమీక్ష (ఎండీఆర్) సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఉప్పల్ పీహెచ్‌సీ పరిధిలోని అమీనా బేగం, శ్రీరంగవరం పీహెచ్‌సీ పరిధిలోని సమీనా ఖాతూన్, కుత్బుల్లాపూర్ పీహెచ్‌సీ పరిధిలోని ఆలమ్ జహాన్ మాతృ మరణాల కేసులను క్షుణ్ణంగా సమీక్షించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా గౌరి ఆయా కేసులకు సంబంధించిన పరిస్థితులను వివరించారు.



ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు సకాలంలో వైద్య సేవలు అందించడంతో పాటు ప్రమాద సూచనలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. రిఫరల్ సేవలను మరింత బలోపేతం చేయాలని, హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు ప్రతిరోజూ పర్యవేక్షించాలని ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్లు ప్రత్యేక శ్రద్ధతో గర్భిణీలకు సంరక్షణ సేవలు అందించాలని, 102 అంబులెన్స్ సేవలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. మాతా-శిశు సంరక్షణ కార్డుల ద్వారా గర్భిణీల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రక్తహీనత వంటి సమస్యలను ముందుగానే గుర్తించి



అవసరమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అలాగే పోషకాహారం, సాధారణ ప్రసవాల ప్రాధాన్యం, ఆరోగ్య శాఖ అందిస్తున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడం ద్వారా మాతృ మరణాలను నివారించవచ్చున్నారు. మాతా-శిశు సంరక్షణ సేవల అమలులో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. “జిల్లాలో ఇకపై ఒక్క మాతృ మరణం కూడా నమోదు కాకుండా చేయడమే లక్ష్యం” అని ఫైజాన్ అహ్మద్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఉమా గౌరి, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ గీతా, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవిలత, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ లావణ్య, డిప్యూటీ డెమో వసంత, డీఎస్ఓ యాదగిరి, సంబంధిత పీహెచ్‌సీల వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్లు, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించిన అధికారులు

- జవహర్‌నగర్ ఆర్మీ డెంటల్ కాలేజీలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన సదస్సు -- యువతతో డ్రగ్ నిరోధక ప్రతిజ్ఞ

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డ్రగ్ నిరోధక కార్యక్రమంలో భాగంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్‌లోని ఆర్మీ డెంటల్ కాలేజీలో మాదకద్రవ్యాల నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ పరిశీలన విభాగ అధికారి డాక్టర్ బి. నయ్ షా మాట్లాడుతూ, “మాదక ద్రవ్యాలకు నో చెప్పండి -- జీవితానికి అవును చెప్పండి” అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో పెరగాలని, డ్రగ్స్ రహిత తెలంగాణ, భారతదేశ నిర్మాణం ప్రతి పౌరుడి బాధ్యత అని



పేర్కొన్నారు. సమాజమంతా కలిసి పనిచేసినప్పుడే డ్రగ్ ఫ్రీ తెలంగాణ లక్ష్యం సాధ్యమవుతుందని తెలిపారు.

అదనపు డ్రగ్ రహిత పర్యవేక్షణ అధికారి రిషిబ్ తివారి మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జూన్ 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారని తెలిపారు. యువత, విద్యార్థులు, ప్రజల్లో మాదక ద్రవ్యాల దుష్పరిణామాలపై విస్తృత అవగాహన కల్పించడం అవసరమని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ, సమాజ శాంతి భద్రతలపై తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరించారు.



నార్కోటిక్ విభాగం ఏసీపీ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజలు, ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన, సురక్షితమైన తెలంగాణ నిర్మాణానికి అందరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా యువతతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శారద, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ హేమలత, జవహర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదులు, నషాముక్తి భారత్ అభియాన్ ప్రోగ్రామ్ మేనేజర్ జయంతి, పీహెచ్‌సీ డాక్టర్ హరిత, ఆల్వాల్ సీడీపీఓ స్వాతి, ఈగల్ టీం ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, అంగన్‌వాడీ సూపర్వైజర్లు, టీచర్లు, డీడబ్ల్యూఓ కార్యాలయ సిబ్బంది, తల్లిదండ్రులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగారం డివిజన్‌లో 100 ఫీట్ల రోడ్డుపై ప్రజాభిప్రాయ సేకరణ

- గ్రామస్థులు, స్థానిక నాయకులతో ప్లానింగ్ అధికారి శ్రీదేవి సమావేశం
- ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు అలైన్‌మెంట్: అధికారి హామీ

నాగారం డివిజన్ పరిధిలో రాంపల్లి--కరీంగూడ ప్రాంతాల నుంచి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా ప్రతిపాదించిన 100 ఫీట్ల విస్తరణ రోడ్డు ప్రణాళికపై మంగళవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ప్లానింగ్ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్లానింగ్ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ.. ఈ ప్రతిపాదిత 100 ఫీట్ల రోడ్డు నిర్మాణం వల్ల రాంపల్లి, కరీంగూడ ప్రాంతాల నుంచి ఓఆర్‌ఆర్‌కు రవాణా సౌకర్యాలు ఎంతగానో మెరుగుపడతాయని వివరించారు. రోడ్డు అలైన్‌మెంట్‌కు సంబంధించిన సాంకేతిక వివరాలను, ఈ ప్రాజెక్టు ద్వారా భవిష్యత్తులో స్థానికులకు చేకూరే సామాజిక, ఆర్థిక ప్రయోజనాలను ఆమె మ్యాప్‌ల ద్వారా వివరించారు.

### అధికారుల దృష్టికి స్థానికుల సమస్యలు:



సమావేశంలో గ్రామస్థులు, స్థానిక నాయకులు తమ అభిప్రాయాలను, సందేహాలను అధికారుల ముందు ఉంచారు. రోడ్డు విస్తరణ కారణంగా స్థానికంగా ఎదురయ్యే భూసేకరణ సమస్యలు, ఇళ్లు, దుకాణాలు కోల్పోయే అవకాశం ఉన్న బాధితులకు ప్రత్యామ్నాయ మార్గాలు, నష్టపరిహారం వంటి అంశాలపై వారు అధికారులను ప్రశ్నించారు. అలాగే అలైన్‌మెంట్‌లో కొన్ని మార్పులు చేయాలని పలు సూచనలు చేశారు.

### ప్రజానుకూలంగానే నిర్ణయాలు:

గ్రామస్థుల నుంచి వచ్చిన వినతులు, సూచనలపై ప్లానింగ్ అధికారి శ్రీదేవి సానుకూలంగా స్పందించారు. స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు, నష్టాలు కలగకుండా ప్రణాళికను అమలు చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు వ్యక్తపరిచిన అభ్యంతరాలను, సూచనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిశీలించిన తదనంతరమే తుది అలైన్‌మెంట్ ఖరారు చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో నాగారం పరిసర ప్రాంతాల గ్రామ పెద్దలు, నివాసితులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు ప్రణాళికా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## కొబ్బరి చెట్టుపై ఒరిగిన కరెంటు స్తంభం

- భయాందోళనలో స్థానిక ప్రజలు

మొగల్తూరు జూన్ 23 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్



పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం జిల్లేడుతిప్ప గ్రామం నుంచి కోమటి తప్ప వెళ్లే మార్గంలో ఆర్ అండ్ బి రహదారి పక్కన కొబ్బరి చెట్టుపైకి ఒరిగిపోయిన విద్యుత్ స్తంభం స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. స్తంభం పూర్తిగా వంగిపోయి కొబ్బరి చెట్టుకు ఆనుకుని ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు కూడా స్తంభంపై ఒత్తిడికి గురై ఉండటంతో గాలులు, వర్షాలు వచ్చిన సమయంలో ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. సమీపంలో వ్యవసాయ భూములు, నీటి కాలువ ఉండటంతో రైతులు, కూలీలు నిత్యం ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఒరిగిపోయిన స్తంభాన్ని తొలగించి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రమాదం జరగక ముందే అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కార్యకర్తలే పార్టీకి బలం.. కష్టాల్లో ఉన్న వారికి అండగా బీజేపీ యువమోర్చా.

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.



“పార్టీకి కార్యకర్తలే వెన్నుముక కష్టాల్లో ఉన్న కార్యకర్తలను, వారి కుటుంబాలను ఆదుకోవడం, వారికి అండగా నిలవడం పార్టీ నాయకత్వం యొక్క బాధ్యత” అని బిజెపి నేతలు ఉద్ఘాటించారు. పంగిడిగూడెం గ్రామంలో బిజెపి యువమోర్చా ఆధ్వర్యంలో జరిగిన పరామర్శ కార్యక్రమంలో నాయకులు ఈ మేరకు భరోసా ఇచ్చారు.గ్రామ అధ్యక్షులు నక్క సత్యనారాయణ కుటుంబంలో జరిగిన విషాద సంఘటనతో పాటు, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పార్టీ నేతలు, కార్యకర్తలను ఈ సందర్భంగా నాయకులు పరామర్శించారు. మండల కోశాధికారి మల్లవరపు సుబ్బరాజు భార్య ఆపరేషన్, గ్రామ కార్యదర్శి కృష్ణాపూరపు సుమ కుటుంబ సభ్యుల కంటి ఆపరేషన్, మరియు పార్టీ కార్యకర్త మాణిక్యాల వెంకటేశ్వరరావు కంటి ఆపరేషన్ నేపథ్యంలో వారిని కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యువమోర్చా అధ్యక్షులు రాయపాటి రాజు చౌదరి, మండల ఉపాధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యాలరావు, సొంగ వీరాంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు బాణం వినోద్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మిడత నాగేశ్వరరావు, మణిమాల చింతయ్య, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అబ్బ దాసరి నాగు, పంగిడిగూడెం గ్రామ అధ్యక్షులు నక్క సత్యనారాయణ, తక్కెళ్ళపాడు బిజెపి లీడర్ ఈశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పడమట పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్న సేవలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే మద్దిపాటి.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 23 ద్వారకాతిరుమల ప్రతినిధి.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మంగళవారం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు, పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు చేసి స్వామివారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వీరికి ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు, స్వామివారి ప్రసాదాలను ,శేష వస్త్రాన్ని సమర్పించారు. ఈవో వి .త్రినాధరావు స్వామివారి జ్ఞాపికను అందించారు. వీరితోపాటు ఆలయ అధికారులు, అర్చకులు , కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 63వ బూత్ నందు జరిగిన “సర్” ప్రోగ్రాం

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 23;

మాచర్ల పట్టణంలోని పదో వార్డు 63వ బూతు నందు మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటర్ వెరిఫికేషన్(సర్) ప్రోగ్రాం జరిగింది. ఈ ప్రోగ్రాం లో పదో వార్డు 63వ బూత్ ఇంచార్జ్ షేక్ జానీ భాషా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# ఎం.ఏ తెలుగు కోర్సు ప్రవేశాలకు గడువు పొడిగింపు

ఎల్కతుర్తి జూన్ 23,(జనసముద్రం)

వరంగల్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో రెగ్యులర్ ఎం.ఏ తెలుగు కోర్సులో ప్రవేశాల కోసం దరఖాస్తు గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడిగించినట్లు జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202627 విద్యాసంవత్సరానికి సంబంధించిన పలు పీజీ కోర్సుల ప్రవేశాలకు తెలుగు విశ్వవిద్యాలయం ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేసింది.

ఇందులో భాగంగా వరంగల్ ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో ఎం.ఏ తెలుగు కోర్సులో ప్రవేశం పొందదలచిన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు teluguuniversity.ac·in లేదా pstucet.orgద్వారా జూన్



30, 2026లోగా సాధారణ రుసుముతో దరఖాస్తు సమర్పించాలి. మరిన్ని వివరాల కోసం 9989417299, 9989139136, 7989385451 నంబర్లను సంప్రదించవచ్చు.

# భద్రాచలం మొబైల్ కోర్టును పునరుద్ధరించాలి.

# భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్.



భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు వినతిపత్రం అందిస్తున్న భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు

జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

భద్రాచలంలోని మొబైల్ కోర్టును రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. ఆర్.టి. నంబర్ 70ని వెంటనే ఉపసంహరించుకోవాలని భద్రాచలం బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు భద్రాచలం స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కు బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారము వినతిపత్రం సమర్పించారు. అలాగే, ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖ మంత్రికి విన్నవించాలని వారు నిర్ణయించారు. దీనితో పాటు, 2019 తర్వాత ఎన్రోల్ అయిన న్యాయవాదులందరికీ ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులను ఇష్యూ చేయాలని బార్ అసోసియేషన్ ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొడాలి శ్రీనివాసన్, ప్రధాన కార్యదర్శి పూసాల శ్రీనివాసాచారి, సంయుక్త కార్యదర్శి తాత లలిత, మాజీ అధ్యక్షులు కోట దేవదానం, సీనియర్ న్యాయవాదులు గోడపర్తి నాగరాజు, రావి రామ్మోహన్, అవులూరి సత్యనారాయణ, కె. అరుణ, నర్మదా, పడిసిరి శ్రీనివాసరావు, ఎం.వి. రమణ, విజ్జగిరి రవితేజ,కొత్తపల్లి రాంబాబు గాయత్రి మరియు ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్యను అభ్యసించడానికి చేయూతగా మండవ చారిటబుల్ ట్రస్ట్

జనసముద్రం న్యూస్, జూన్ 23 పల్నాడు జిల్లా ప్రతినిధి :



కారంపూడి మండలం వ్యపలెం పల్లె గ్రామానికి చెందిన మనీషా చిన్నకొదమగుండ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025, 2026వ సంవత్సర పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600 మార్కులకు 570 మార్కులను సాధించింది. అయితే తర్వాత కాలేజీలో చదువుకోవడానికి ఆర్థికంగా మనిషా కుటుంబం ఇబ్బందులు ఎదుర్కొంటున్న సంగతి తెలుసుకున్న మండవ చారిటబుల్ ట్రస్ట్ బృందం మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవికి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి తన బృందంతో వ్యపలం పల్లె వెళ్లి మనిషా కుటుంబ సభ్యులను కలుసుకొని మనీషా చదువుకోవడం కోసం మండవ చారిటబుల్ ట్రస్ట్ సహాయంగా ఎప్పుడూ ముందుంటుందని చెప్పి 20వేల రూపాయలను మనీషాకు అందజేశారు. మండవ రవి అలాగే ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆడపిల్ల మహాలక్ష్మి అలాగే తన కుటుంబాన్ని చక్కదిద్దే అమ్మ అని ప్రతిరోజు వ్యపలం పల్లె నుండి చిన్న కొదమగుండ్ల పాఠశాలకు వెళ్లి బాగా చదువుకొని 570 మార్కులు సాధించి పాఠశాలకు పాఠశాల ఉపాధ్యాయులకు తమ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన ఆమె పట్టుదల ఆమెను జీవితంలో గొప్ప స్థాయిలో నిలబడటానికి కారణం అవుతుందని తెలిపారు. అలాగే మనిషా చదువుకోవడానికి మండవ చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ సహాయపడుతూనే ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలియో రహిత సమాజంగా మనందరం పనిచేయాలి

# " మెడికల్ ఆఫీసర్ చైతన్య"




నెల్లూరు, జూన్ 23, జనసముద్రం జిల్లా ప్రతినిధి

నాడు మన వైద్య శాస్త్ర పరిజ్ఞానంతో ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులను పూర్తిగా నిర్మూలించుకున్నాం, అదే పంథాలో " అంగవైకల్యానికి కారణమైన పోలియో వ్యాధి నిర్మూలనతో పోలియో రహిత సమాజం మార్పు దిశగా మనం పని చేయాలని

వైద్యాధికారి చైతన్య సూచించారు. జూన్ నెల 28,29,30 తేదీలలో జరగనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వెల్లడించారు. మంగళవారం ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని దొరవారి సత్రం పి హెచ్ సి లో ఆరోగ్య సిబ్బంది, ఆశా, అంగన్వాడి కార్యకర్తలకు కార్యక్రమ నిర్వహణపై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోజులపాటు జరుగునున్న పల్స్ పోలియో కార్యక్రమం లో అందరూ భాగస్వాములై అర్హులైన0-5 ఏళ్లలోపు చిన్నారులకు రెండు చుక్కలు అందేలా చూడాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ధనలక్ష్మి వివరించారు. మొదటి రోజున పోలియో బూత్ లోనే చిన్నారులకు చుక్కలు వేయాలని తెలియజేశారు. రెండవ రోజున హౌస్ మార్కింగ్ చేస్తూ, చుక్కలు వేసుకోని వారిని గుర్తించి పోలియో చుక్కలు అందజేయాలని, మూడవ రోజున × మార్క్

గృహాలను పర్యవేక్షించి, ఆరోజు ఆ ఇంటిలో పిల్లలు ఉండి, చుక్కలు వేసుకుని వారికి పోలియో చుక్కలు వేసి ఎక్స్ గుర్తును గుర్తును వైగా గా మార్క్ చేయాలని తెలియపరిచారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న పల్స్ పోలియో కార్యక్రమం నూరు శాతం లక్ష్యాలు సాధించి విజయవంతానికి కృషి చేయాలని ఆదేశించారు.

ప్రతి 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు రెండు చుక్కలు ఎంతో విలువైనవని, అంగవైకల్యాన్ని అధికమించేందుకు రెండు చుక్కలు ప్రాధాన్యమైనవని,

ప్రతి బిడ్డకు అందేలా చూడాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బందిపై ఉందన్న సంగతి గుర్తు చేసుకుని మనందరం పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ధనలక్ష్మి, పి హెచ్ ఎన్ శ్రీదేవి, హెల్త్ విజిటర్ పెంచలమ్మ, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులుసమర్పించిన భా.జ.పా

జన సముద్రం న్యూస్ జూన్ 23:
బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలోని భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు సమర్పించారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు కుంజా ధర్మా మాట్లాడుతూ, భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ దేశ సమైక్యత, జాతీయవాద భావజాలానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. దేశ విభజన సమయంలో మొత్తం బెంగాల్‌ను పాకిస్తాన్‌లో కలపాలన్న ప్రయత్నాలను అడ్డుకొని, పశ్చిమ బెంగాల్ భారతదేశంలో కొనసాగేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం అనంతరం కేంద్ర మంత్రిగా సేవలందించిన ఆయన, దేశ ప్రయోజనాల విషయంలో రాజీపడకుండా తన మంత్రి పదవికి రాజీనామా చేసి ప్రజాస్వామ్య విలువలను చాటిచెప్పారని తెలిపారు.




జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా, ప్రత్యేక ప్రతిపత్తిని వ్యతిరేకిస్తూ "ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ ఔర్ దో నిషాన్ నహీ చలేగా" అనే నినాదంతో ఉద్యమించిన డాక్టర్ ముఖర్జీ, దేశ సమగ్రత కోసం తన జీవితాన్నే అర్పించారని కుంజా ధర్మా అన్నారు.

1953 జూన్ 23న కాశ్మీర్‌లో నిర్బంధంలో ఉండగానే ఆయన అమరుడయ్యారని, నేడు దేశవ్యాప్తంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామని తెలిపారు. భారతదేశ




ఏకత్వం, అఖండత కోసం ఆయన చూపిన మార్గం నేటికీ దేశభక్తులకు స్ఫూర్తిగా నిలుస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, బీజేపీ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ముత్యాల చంద్రశేఖర్, ఆవుల సుబ్బారావు, బోడ సత్యనారాయణ, దేవరపల్లి వెంకటేశ్వర్లు, షేర్ శ్రీను, జంపాల ప్రభాకర్, జి. వెంకటేశ్వర్లు (జీవా), కనసాని శ్రీనివాస్, జి. కేశవరావు, రంగులగుర్తి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

# విజయపురి సౌత్ ఫిల్టర్ హౌస్ నుండి త్రాగునీటిని విడుదల చేస్తున్న అధికారులు

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 23

నాగార్జునసాగర్ విజయపురి సౌత్ ఫిల్టర్ హౌస్ నుంచి త్రాగునీటిని కాలనీకి సరఫరా చేయడం జరుగుతుంది. ఫిల్టర్ హౌస్ కు సంబంధించిన మోటార్లు మరమ్మతులకు గురికావడం జరిగింది. స్థానిక సిబ్బంది అధికారులు మరమ్మతులకు గురైన మోటార్లను అందుబాటులోకి తీసుకువచ్చి నీటి సరఫరా చేయడం జరుగుతుంది.

స్థానికంగా ఉన్న కూటమి నాయకులు అధికారులతో కలిసి సమస్య తీవ్రతం కాకుండా చర్యలు చేపట్టారు. మోటార్లు మరమ్మత్తుల విషయం స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే ఆదేశాలతో యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపట్టి తాగునీటిని పునర్ధించటం జరిగింది.

2016 లో గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ . 5 కోట్లతో సాగర్ ఫిల్టర్ హౌస్ లో నూతన



భవనాలు, ట్యాంకులు, నూతన మోటార్లను ఏర్పాటు చేయటం జరిగింది. గత వైసిపి హయాంలో ఫిల్టర్ హౌస్ అభివృద్ధికి చర్యలు చేపట్టకపోవడంతో ప్రస్తుత పరిస్థితికి కారణమంటూ పలువురు చర్చించుకుంటున్నారు.

ఈ కార్యక్రమంలో ఈ ఈ రమేష్, డి ఈ స్వరూప రాణి, జేఈ హిమబిందు తోపాటు ఫిల్టర్ హౌస్ సిబ్బంది పాల్గొన్నారు. కూటమి నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# తిన్నింటి వాసాలు లెక్కపెట్టే వారు కూడా...!! నీతులు బోధించడమా..!?

**- పంచాయతీలో వార్డు నెంబర్లు, కార్యకర్తలు, చేయవలసిన పనులు విప్పు మరియు ఎమ్మెల్యే పదవిలో ఉండి.. " సీఎం రిలీఫ్ ఫండ్"... చెక్కులు పంపిణీ చేయడం ఏంటబ్బా..!!**

**- ఓట్లే వేపించుకున్న ఊరిని పరిశుభ్రంగా ఉంచు...!! తరువాత పక్క ఊరు మీదకి కలిసికట్టుగా పోదాం అంటూ హితువు పలికారు..!!**

తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్
జూన్ 23 జన సముద్రం న్యూస్

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ నిన్న ప్రెస్ మీట్ పెట్టడం, కోస్తాంధ్రలో డిప్యూటీ సీఎం మీద వైసిపి వారు కాపులకు ఏం చేశారని ప్రశ్నించడం జరిగింది.. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి డాక్టర్ సయ్యద్ అహ్మద్ ప్రశ్నిస్తూ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కి రైల్వే కోడూరు తప్ప రాష్ట్ర మొత్తం కనిపిస్తుంది ,అని తెలియజేశారు....



ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గతంలో వైసిపి వాలంటీర్లు చేసే పనులు ఎమ్మెల్యే స్థాయిలో చెక్కులు పంపిణీ చేసుకుంటున్నారు తప్ప అభివృద్ధి గురించి మరియు వారి సామాజిక వర్గం గురించి ఏనాడు పట్టించుకున్నదే లేదని గుర్తు చేశారు....

మీరు ఎమ్మెల్యే కాకముందు వైసీపీలో ఒక సర్పంచిగా ఉండి ఆ పార్టీ నుండి గౌరవ మర్యాదలు తెచ్చుకొని మిమ్మల్ని గెలిపించుకున్న నాయకులు కూడా గతంలో వైసీపీ నుండి కాంట్రాక్టులు తెచ్చుకొని ఈరోజు అదే పార్టీ రొమ్ము గుద్దుతున్నారని తెలియజేశారు....! గతంలో వైసిపి ప్రభుత్వం రోడ్లు తప్ప అన్ని సంక్షేమ పథకాలు చేసిందని.. నేటి ప్రభుత్వం రోడ్ల తప్ప ఇంకో సంక్షేమం చేసేది లేదు అన్నట్టు కంకణం కట్టుకున్నారని ఎద్దేవా చేశారు.... గత కొంతకాలంగా ఆయన మూలంగా వారి సొంత పార్టీ భ్రష్టు పట్టడం వల్ల కొణిదల పవన్ కళ్యాణ్ ని కాకా పట్టే పనిలో ఉన్నట్టున్నారు.. ఓట్లు వేసిన ప్రజల మంచి గురించి ఇప్పుడైనా ఆలోచించి వాలంటీర్లు చేయాల్సిన పనులు ఆపి కోడూరు నియోజకవర్గ సమస్యలపై దృష్టి సారించాలని హితువు పలికారు.... దేవుడు ప్రజల భవిష్యత్తు ను మార్చగలిగే ఇంత మంచి అవకాశం ఇస్తే దీన్ని స్వలాభాలకు ఉపయోగించుకుంటున్నారని ఆవేదన చెందారు..

# భక్తుల సంతృప్తే లక్ష్యంగా రొట్టెల పండుగకు ఏర్పాట్లు

**- అధికారులందరూ సమర్థవంతంగా పనిచేసి రొట్టెల పండుగను విజయవంతం చేయాలి**

**- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ**

**- భక్తుల అపార నమ్మకం, విశ్వాసానికి ప్రతీక నెల్లూరు రొట్టెల పండుగ అని**

**- పరిశుభ్రత, భద్రత, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు మంత్రి నారాయణ దిశా నిర్దేశం**

నెల్లూరు, జూన్ 23, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రొట్టెల పండుగను విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు.

ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గాలో జరగనున్న రొట్టెల పండుగ ఏర్పాట్లపై సోమవారం దర్గా ప్రాంగణంలో వివిధ శాఖల అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా పోలీసు అధికారి అజిత వేజెండ్ల, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, నగర మేయర్ సుజాత, జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రొట్టెల పండుగ భక్తులవిశ్వాసానికి,నమ్మకానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తులు దర్గాను సందర్శిస్తుండటంతో వారికి అవసరమైన అన్ని



సౌకర్యాలు కల్పించేలా అధికారులు ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, దర్గా ప్రాంగణం, స్వర్ణాల చెరువు ఘాట్లు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రత, భద్రత, తాగునీరు, రాకపోకల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీసులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, నిఘా పరికరాలను ఏర్పాటు చేసి భక్తుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అగ్నిమాపక, మత్స్య, విద్యుత్ శాఖల సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, మున్సిపల్ అధికారులు భక్తులకు తగినంత తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

దర్గా అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. గతంలో తమ హయాంలో దర్గా అభివృద్ధికి పలు పనులు చేపట్టామని, ప్రస్తుతం ముఖ్యమంత్రిమంజూరు చేసిన ఐదు కోట్ల రూపాయలతో ప్రార్థనా మందిరం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పడవ విహార సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అలాగే కసుమూరు, ఏఎస్‌పేట, బారాషహీద్ దర్గాలను అనుసంధానిస్తూ ఒక పర్యాటక వలయంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. రొట్టెల పండుగ విజయవంతం కావడానికి ప్రతి శాఖ సమష్టిగా పనిచేసి భక్తులందరూ సంతృప్తి చెందేలా చూడాలని సూచించారు.

రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రొట్టెల పండుగ పవిత్రమైన పండుగ మాత్రమే కాకుండా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. భక్తుల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు మరింత మెరుగ్గా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ రొట్టెల పండుగ నిర్వహణకు అవసరమైన ప్రభుత్వ యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నామని, అన్ని శాఖల అధికారులకు విధులు కేటాయించి ఏర్పాట్లను పక్కాగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్కింగ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ మళ్లింపు సమాచారాన్ని ఎప్పటికప్పుడు భక్తులందరికి తెలిసేలా సమాచార శాఖ ద్వారా మీడియాలో తెలిపే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

అనంతరం మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు దర్గా ప్రాంగణంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో స్థానిక నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, దర్గా కమిటీ చైర్మన్ మునీర్ బాష, నగర పాలక సంస్థ కమిషనర్ నందన్,అదనపు పోలీసు అధికారులు దీక్ష, సౌజన్య, రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ఒంటిమిట్ట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలగుంట ఈశ్వరయ్య భేటీ





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 23:**
ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తో ఒంటిమిట్ట టిడిపి క్లస్టర్ ఇంచార్జి తుమ్మలగుంట ఈశ్వరయ్య మంగళవారం కలిశారు. టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ లకు టిడిపి మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.

ఈ శిక్షణ తరగతులకు ఒంటిమిట్ట టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలగుంట ఈశ్వరయ్య హాజరయ్యారు

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ తో ఈశ్వరయ్య ఒంటిమిట్ట రాజకీయ పరిస్థితుల గురించి వివరించారు

## దాతృత్వం చాటుకున్న రమణ చారిటబుల్ ట్రస్ట్ నోట్ బుక్స్ అందజేసిన నవులూరి శివారెడ్డి, పి.శ్రీరాములు









**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, దుర్గి, జూన్ 23;**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి లోని పిఎం.శ్రీ. మోడల్ స్కూల్ లో మంగళవారం పదవతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు రమణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి, ట్రస్ట్ ట్రజరర్ పాత్లావత్ శ్రీరాములు నాయక్ సుమారు వందమంది కి ఉచితంగా నోట్ బుక్స్ అందజేసి వారి దాతృత్వం చాటుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ ముజిబీర్ రెహిమాన్ శివారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు కె.కృష్ణ తేజ, పి.బాలస్వామి (బోటనీ), ధమ్జా నాయక్ (తెలుగు) పి.సుధాకర్, బి.కె.ఎస్ ప్రకాష్ రాజు(మ్యాథ్స్) మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ... ఈ నోట్ బుక్స్ ఇవ్వడం అనే కార్యక్రమం రమణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పిల్లలకు అవసరమైనప్పుడల్లా సంవత్సరం మొత్తం కొనసాగుతొందని తెలియజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

## కుందుర్పమ్మకు విశేష పూజలు





**కుందుర్పి, జూన్ 23 (జనసముద్రం) న్యూస్ :**
మండల కేంద్రంలోని కుందుర్పమ్మ ఆలయంలో మంగళవారం పూజారి జస్వంత్ ఆధ్వర్యంలో విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు, ఆకు పూజ, కుంకుమర్చన నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలను, దీపారాధన చేపట్టారు.

కోరిన కోర్కెల తీర్చే కొంగు బంగారంగా విరిజల్లుతున్న అమ్మవారికి వివిధ గ్రామాల నుంచి వచ్చి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవారికి పుష్పాలంకరణ, వెండి ఆభరణాలతో, సుందరంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తాదులు అమ్మవారిని కోరుతూ మా ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో, నిండు నూరేళ్లు చల్లగా, ఉండాలని మరియు విద్య, బుద్ధి, దన ధాన్యం కల్పించాలని అమ్మవారి అనుగ్రహం పొందారు.

## విందు సమావేశాన్ని భగ్నం చేయడంపై మంత్రి నారాయణ కు ఫిర్యాదు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 23:**
జూన్ 14 వ తేదీ ఆదివారం ఒంటిమిట్ట మండలం మంటపంపల్లిలో ఉన్నం కిరణ్ స్వామి స్వగృహంలో రాజంపేట ఆరు మండలాల నాయకులకు విందు సమావేశం ఏర్పాటు చేయగా ఇంచార్జి జగన్ మోహన్ రాజు వేరే మండలాల నుండి కొంతమందిని తాగించి కిరణ్ స్వామి ఇంటిపైకి పంపిన ఘటన గురించి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయ రెడ్డి మంత్రి పొంగూరు నారాయణ కు సోమవారం ఫిర్యాదు చేశారు. చంద్రబాబు దృష్టికి, లోకేష్ దృష్టికి

ఈ విషయాన్ని తీసుకెళ్తానని, ఇప్పటికే పార్టీ ఆఫీసులో ఈ విషయం పైన ఫిర్యాదులు వచ్చాయని నారాయణ పేర్కొన్నట్టు తెలిసింది.

## వైభవంగా బారాషహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ ప్రమాణ స్వీకారం

- దర్గా అభివృద్ధికి 5 కోట్లు కేటాయించిన సీఎం చంద్రబాబు
- వైసీపీ హయాంలో దర్గా పై నిర్లక్ష్యం.
- కూటమి పాలనలో మళ్లీ మంచి రోజులు-మంత్రి నారాయణ
- రొట్టెల పండుగకు 14 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం.
- పారిశుధ్యానికి పెద్దపీట
- 30 ఏళ్లుగా నేను బారాషహీద్ దర్గా భక్తుడిని: ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి




**నెల్లూరు, జూన్ 23, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం బారాషహీద్ దర్గా ఫెస్టివల్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది.ముందుగా బారాషహీద్‌ల సమాధులను దర్శించిన మంత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం దర్గా అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు దర్గా కోసం ఐదు కోట్ల రూపాయలు కేటాయించారని మంత్రి నారాయణ తెలిపారు. గతంలో 2014లో నారాయణ మంత్రిగా ఉన్నప్పుడే స్వర్ణాల చెరువు ఘాట్లు, మరుగుదొడ్లు, రూ.20 కోట్లతో కన్వెన్షన్ సెంటర్ వంటి పనులకు పునాది పడిందని వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ గుర్తుచేశారు. దర్గాకు తాను 30 ఏళ్లుగా భక్తుడినని, గత ప్రభుత్వ హయాంలో దర్గా అభివృద్ధి కోసం పోరాడానని ఎమ్మెల్యే కోటంరెడ్డి పేర్కొన్నారు.తన హయాంలో ఈద్గా, ముఖద్వారాలు నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాబోయే రొట్టెల పండుగలో భక్తుల సంఖ్య 14 లక్షలకు పైగా పెరిగే అవకాశం ఉన్నందున, పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులంతా సమన్వయంతో అద్భుతమైన ఏర్పాట్లు చేయాలని, దర్గా సంపూర్ణ సర్వతోముఖాభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తామని నేతలు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, మేయర్ సుజాతా అశోక్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించిన పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్







**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూన్ 23.**
మాచర్ల మండల పరిధిలోని వి.పి .సౌత్ ప్రాంతంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన పథకం జల్ జీవన్ మిషన్ . మంగళవారం నాడు పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సంజన సింహ దర్శించారు.

ఉన్నతాధికారులు జాయింట్ కలెక్టర్ కు జల్ జీవన్ యంత్రాంగం పనితీరు, నిర్వహణ మరియు మీరు సరఫరా విధానాలను జాయింట్ కలెక్టర్ కు వివరించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని జాయింట్ కలెక్టర్ సిబ్బందితో సందర్శించడం జరిగింది.

కార్యక్రమంలో ప్రాథమిక సామాగ్రి, పరికరాల స్థితి , తదుపరి మెరుగుదలాలపై అక్కడ ఉన్న అధికారులతో చర్చలు జరిపారు. జాయింట్ కలెక్టర్ పల్నాడు మాట్లాడుతూ, జలజీవన్ యంత్రాల ద్వారా పాలుపంచుకునే నీటి వినియోగం సురక్షితంగా, సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని, మరింత టెక్నికల్ మద్దతు మరియు అనుకూలనల ద్వారా సేవా విస్తరణ పై ప్రత్యేక శ్రద్ధ చూపే విషయాన్ని తెలిపారు. అలాగే తక్షణంగా గుర్తైన పొరపాటులను దిద్దేందుకు తగిన సూచనలు జారీ చేశారు.

పల్నాడు ప్రాంత ప్రజలకి మెరుగైన నీటిని అందించటం ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటిని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అధికారి గురజాల, మాచర్ల ఎమ్మార్వో బి .కిరణ్ కుమార్ తోపాటు వివిధ శాఖలకు సంబంధించిన ఉన్నతాధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జనసముద్రం కథనానికి స్పందన


పంచాయతీ కార్యాలయానికి ఆమడ దూరంలో అక్రమ లేఅవుట్
అవగాహన బోర్డు పీకేసిన పట్టించుకోని అధికారులు

మొగల్తూరు
MOGALTURU

మొగల్తూరు, జూన్ 22 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

మొగల్తూరు గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే అక్రమ లేఅవుట్ ఏర్పాటు చేసిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన పంచాయతీ వారి హెచ్చరిక బోర్డును గుర్తుతెలియని వ్యక్తులు( లేఔట్ యాజమాన్యం ) తొలగించినప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ భూములను అనుమతులు లేకుండా ప్లాట్లుగా విభజించి విక్రయాలకు సిద్ధం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకుంటామని అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ, పంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే ఇటువంటి కార్యకలాపాలు కొనసాగడం అధికార యంత్రాంగం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. అక్రమ లేఅవుట్ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన బోర్డును తొలగించిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవడంతో పాటు, లేఅవుట్ ఏర్పాటుపై విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.






- అక్రమ లేఅవుట్‌కు అనుమతులు లేవు
- పంచాయతీ సెక్రెటరీ పరమానందరావు వివరణ

**మొగల్తూరు జూన్ 23 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**
మొగల్తూరులో పంచాయతీ కార్యాలయానికి సమీపంలో ఏర్పాటు చేసినట్లు ప్రచారం జరుగుతున్న అక్రమ లేఅవుట్‌పై "జనసముద్రం"లో ప్రచురితమైన కథనానికి పంచాయతీ సెక్రెటరీ పరమానందరావు స్పందించారు. సంబంధిత స్థలానికి గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి లేఅవుట్ అనుమతులు జారీ చేయలేదని ఆయన స్పష్టం చేశారు. లేఅవుట్ ఏర్పాటు చేసిన వ్యక్తులకు ఇప్పటికే నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పంచాయతీ అనుమతులు లేకుండా ప్లాట్ల విక్రయాలు చేపట్టడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి స్థలాలు కొనుగోలు చేసే ముందు సంబంధిత శాఖల నుంచి అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని సూచించారు. ఈ అక్రమ లేఔట్ లో నిర్మాణాలకు పంచాయతీ నుంచి ఏ విధమైన త్రాగు నీటి సరఫరా, కరెంట్ కనెక్షన్, సిసి రోడ్, డ్రైనేజీ మొదలగు సదుపాయాలు వర్తించవని వినియోగదారులు గుర్తించి ఆక్రమ లే అవుట్ లలో ఇంటి స్థలాలు కొనుగోలు చేయవద్దని సూచించారు. అక్రమ నిర్మాణాలు, అనధికార లేఅవుట్లపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ విషయంపై ప్రజల్లో అపోహలు లేకుండా వాస్తవాలను తెలియజేయడం కోసం ఈ వివరణ ఇస్తున్నట్లు పరమానందరావు వెల్లడించారు. గ్రామంలో అభివృద్ధి పనులు పారదర్శకంగా కొనసాగుతున్నాయని, ప్రజలు అధికారిక అనుమతులు ఉన్న ప్రాజెక్టులపైనే విశ్వాసం ఉంచాలని ఆయన కోరారు.

## వేరు శెనగ విత్తన కాయలను పంపిణి కార్యక్రమం పాల్గొన్న పోలిరెడ్డి సుబ్బారెడ్డి




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 23**
అన్నమయ్య జిల్లా లక్కీరెడ్డి పల్లె మండలం కుర్నూతల రైతు సేవ కేంద్రం నందు రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయలను స్థానిక టిడిపి నాయకుల, అగ్రికల్చర్ అసిస్టెంట్ తో కలసి పంపిణి చేసిన మాజీ డీసీసీబీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి
ఈ సందర్భంగా పోలిరెడ్డి సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. .అన్నదాతలకు పెట్టుబడి భారం తగ్గించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రాయితీ పైన నాణ్యమైన విత్తనాలను అందిస్తుందని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వెంకటరమణ, గంగాల శ్రీనివాసులు,వైస్ వెంకటరమణ, ఓబుల్ రెడ్డి , కుడుముల వెంకటరెడ్డి, జొన్న శ్రీనివాసులు, నాగశివయ్య,రామచంద్ర,పిడతలభాస్కర్,నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఆరిఫ్, హాస్పిటల్ కమిటీ సభ్యులు వెంకటరామరాజు, టిడిపి సీనియర్ నాయకులుబడుగువాసు,మాజీసర్పంచ్వెంకటరమణ ,మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి,యిఎ టైలర్, వైస్ వెంకటరమణ,చిర్ల సుధాకర్ యాదవ్ , గురుమూర్తి, మాజీ డీలర్లు వెంకటేష్, రామయ్య,బడుగు జగన్, నాగశివయ్య,మల్లికార్జున,రాజ,సుబ్బారెడ్డి,సురేంద్ర,రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు